విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

గురువారం 27 జూన్ 2024 | 8పేజీలు

పార్టీ కోసం కష్టపడిన

ఏ ఒక్కరికీ అన్యాయం జరగదు

- మీ ఆత్మస్థైర్యం ముందు నాటి ప్రభుత్వ కుట్రలు పని చేయలేదు
- సామాన్య కార్యకర్తలను మంత్రులు, ఎంపీలను చేసిన చరిత్ర టీడీపీది
- కుప్పం నియోజకవర్గ కార్యకర్తలు, నేతల సమావేశంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

విశాలాంధ్ర - కుప్పం : వైసీపీ ఐదేళ్ల అరాచక పాలనలో కుప్పం నియోజకవర్గ కార్యకర్తలు, నేతలు పడ్డ కష్టాలన్నీ తనకు గుర్తున్నాయని, కష్టపడి పని చేసిన ఏ ఒక్కరికీ అన్యాయం జరగకుండా చూసుకునే బాధ్యత తనదని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. టీడీపీని బలహీన పరచాలనుకున్న నాటి ప్రభుత్వ కుట్రలు నేతలు, కార్యకర్తల ఆత్మస్థైర్యం ముందు పని చేయలేదన్నారు. కుప్పం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ నేతలు, కార్యకర్తలతో చంద్రబాబు బుధవారం సమావేశమయ్యారు.

2లో, మెయిన్‌లో

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు విశేష స్పందన

- 846 అర్జీలు స్వీకరించిన సీఎం నారా చంద్రబాబు

విశాలాంధ్ర - కుప్పం : కుప్పం ఆర్ అండ్ బి అతిథి గృహం నందు నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థ ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తన సొంత నియోజక వర్గం కుప్పంలో రెండ్రోజుల పర్యటనలో రెండో రోజు పర్యటనలో భాగంగా అర్జీ దారుల నుండి సమస్యల అర్జీలను స్వీకరించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి గా పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత మొదటి సారిగా రెండు రోజుల కుప్పం పర్యటనలో భాగంగా బుధవారం ఉదయం కుప్పం ఆర్ అండ్ బి అతిథి గృహం నందు రాష్ట్ర రవాణా మరియు క్రీడల శాఖ మంత్రి రామ్ ప్రసాద్ రెడ్డి, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తో కలసి నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమాన్ని జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ఆర్ అండ్ బి అతిథి గృహం నందు అర్జీదారుల అర్జీలను రిజిస్టర్ చేసుకొనుటకు ప్రత్యేకంగా 18 కౌంటర్లు ఏర్పాటు చేయడం జరిగింది. కుప్పం నియోజకవర్గం తో పాటుగా జిల్లా వ్యాప్తంగా 846 మంది అర్జీదారుల వివిధ రకాల సమస్యల తో నేరుగా ముఖ్యమంత్రి కి అందజేయాలని ఉద్దేశంతో పెద్ద ఎత్తున అర్జీదారులు రావడంతో ముఖ్యమంత్రి స్వయంగా అర్జీదారుల వద్దకు వచ్చి సమస్యల అర్జీలను స్వీకరిస్తూ వారు చెప్పే సమస్యలను వింటూ వారి సమస్యలను వెంటనే పరిశీలించాలని జిల్లా కలెక్టర్ కు చూచించారు. సంబంధిత అధికారులు వెంటనే సమస్యలు పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య మంత్రి ముఖ్య కార్యదర్శి ప్రద్యుమ్న పి.ఎస్,ఎమ్మెల్సీ కంచర్ల శ్రీ కాంత్, అనంతపురం రేంజి డి ఐజి షిమేషి, జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు, జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు,డ్వామా పిడి రాజశేఖర్, స్పెషల్ కలెక్టర్ వెంకట శివ, కుప్పం,చిత్తూరు ఆర్డీఓ లు శ్రీనివాసులు,చిన్నయ్య వివిధ శాఖల జిల్లా అధికారులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఓడిపోయినా సరే... నిధులు తీసుకువస్తా

:మాజీ ఎంపీ వరప్రసాద్

8లో

డయేరియా నియంత్రణకు చర్యలు చేపట్టాలి

: కమిషనర్ అదితిసింగ్

చెరువు మట్టి అక్రమ తవ్వకాలు... అడ్డుకున్న గ్రామస్తులు

వార్త 3లో

దుప్పల వారి కండ్రిగలో డెంగ్యూ జ్వరాలు

వార్త 4లో

ఆర్టీసీ కార్మికుల ఉద్యోగుల సమస్యలను

ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తాం

- కుప్పం ఆర్టీసీ బస్టాండ్‌ను దేశంలోని అత్యున్నతమైన ప్రమాణాలు కలిగిన బస్టాండ్‌గా తీర్చిదిద్దుతాం
- ఆర్టీసీ సమస్యలు పరిష్కరించుకున్న తర్వాతనే మహిళలకు ఉచిత బస్ ప్రయాణం

- మంత్రి రామ్ ప్రసాద్ రెడ్డి

.... వార్త 2లో ....

ఆక్రమణల పేరుతో...

పేదల జోలికి వస్తే ఊరుకోం

- సిపిఐ జిల్లా కార్యదర్శి పి.మురళి

వీధి వర్తక వ్యాపారులకు అండగా ఏఐటియుసి ఉంటుంది

- ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.రాధాకృష్ణ

వీధి వర్తక వ్యాపారులకు ఏ ఒక్కరికి అన్యాయం జరగదు : కార్పొరేషన్ కమిషనర్

2లో,

ఏ ఒక్కరికీ అన్యాయం జరగదు

(మొదటి పేజీ తరువాయి) గత ఐదేళ్ల పనితీరును, ఎన్నికల్లో అవలంబించిన విధానాలపై చంద్రబాబు సమీక్షించారు. 2029 ఎన్నికలకు ఏ ప్రణాళికతో పనిచేయాలో నేతలు, కార్యకర్తలకు సూచించారు. అనంతరం వారిని ఉద్దేశించి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ... 8 సార్లు నేను కుప్పం నుండి ఎమ్మెల్యేగా గెలిచాను, గత ఐదేళ్లలో పాలనలో జరిగినంత హింస, దాడులు, దారుణాలు ఏనాడూ చూడలేదు. నన్ను నైతికంగా దెబ్బతీయాలని చూశారు. స్థానిక నేతలు, కార్యకర్తలపై దాడులు చేసి, ప్రలోభాలకు గురిచేసి నాయకత్వాన్ని దెబ్బతీయాలని చూశారు. అయినా వారి ఎత్తులు సాగలేదు. పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల్లో వైసీపీ నేతలు అక్రమాలకు పాల్పడ్డారు. టీడీపీ అభ్యర్థులను కనీసం నామినేషన్ కూడా వేయనీయలేదు. నేను జిల్లా పర్యటనకు వస్తే జీవో-1 తెచ్చి రాకుండా అడ్డుకున్నారు. నిరసన తెలిపిన కార్యకర్తలపైనా అక్రమ కేసులు బనాయించారు. అక్రమంగా 10 మందిని అరెస్టు చేసి 30 రోజుల పాటు జైల్లో పెట్టారు. ఇలా ఒకటని కాదు, అన్ని విధాలుగా ప్రయత్నించి కుప్పంలో టీడీపీని దెబ్బకొట్టాలని చూశారు. వాటన్నింటిని తట్టుకుని మీరు పని చేశారు. అధికారంలో ఉన్న ఐదేళ్లలో కుప్పం నియోజకవర్గ అభివృద్ధికి నాటి ప్రభుత్వం రూపాయి కూడా ఖర్చులేదు. సామాన్య కార్యకర్తలను మంత్రులు, ఎంపీలను చేసిన చరిత్ర టీడీపీది. నాపై రెండు గురుతర బాధ్యతలున్నాయి. ఒకటి కుప్పంను దేశంలోనే నెంబర్ -1 నియోజకవర్గంగా అభివృద్ధి వైపు తీసుకెళ్లడం, రెండు కుప్పంలో పార్టీ కోసం కష్టపడి పని చేసిన వారిని గుర్తించి పదవులు ఇవ్వడం. మీరంతా ప్రజలతో మమేకమై బాగుండాలి. గత ప్రభుత్వం చేసిన తప్పిదాలు మీరు కూడా చేయొద్దు. గత ప్రభుత్వానికి మన ప్రభుత్వానికి మధ్య మార్పు ప్రజలకు కనిపించాలి అని తెదేపా శ్రేణులకు తెలిపారు. మనమంతా క్రమశిక్షణ, బాధ్యతతో ఉండాలి. బాగా పని చేస్తే ఏ స్థాయి నాయకుడు అయినా వారి ఇంటికి వెళ్లి నేనే అభినందనలు తెలుపుతా. నా చుట్టూ తిరగకుండా పార్టీపై దృష్టి పెట్టాలి. సామాన్య కార్యకర్తలను ఎంపీలు, మంత్రులుగా చేసిన చరిత్ర మన టీడీపీకి ఉంది. కష్టపడి పని చేసిన ప్రతి ఒక్కరికీ న్యాయం చేసే పూచి నాది. అని సీఎం చంద్రబాబు నాయుడు టీడీపీ నేతలు, కార్యకర్తలకు భరోసా ఇచ్చారు.

పేదల జోలికి వస్తే ఊరుకోం

విశాలాంధ్ర - తిరుపతి : ఏఐటియుసి ఆధ్వర్యంలో వీధి వర్తక వ్యాపార కార్మిక ఫెడరేషన్ ఆధ్వర్యంలో తిరుపతి కార్పొరేషన్ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ ధర్నా కార్యక్రమానికి ఏఐటియుసి నగర ప్రధాన కార్యదర్శి ఎన్ డి రవి అధ్యక్షత వహించడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కె రాధాకృష్ణ లు మాట్లాడుతూ తిరుపతి నగరంలో కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత తెలుగుదేశం పార్టీ నాయకుల దందాలు ఎక్కువయ్యాయని అందుకు మునిసిపల్ అధికారుల సహాయ సహకారాలు మెండుగా ఉన్నాయంటూ విమర్శించారు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వీధి వర్తక వ్యాపారస్తుల వద్ద నుండి ఆటో కార్మికుల వద్ద నుండి పెద్ద ఎత్తున దందాలు వసూలు చేశారని అదే కోవలో నేడు తెలుగుదేశం పార్టీ నాయకులు తిరుపతి నియోజక వర్గాన్ని ప్రాంతాలుగా విభజించి ఒక్కో నాయకుడికి ఒక్కో రకమైన దందాకు తెరలేపారని వీరి ఆశలతో చిరు వ్యాపారులు భయంతో అల్లాడిపోతున్నారని వారికి మునిసిపల్ అధికారులు కూడా అండగా ఉంటున్నారని అందుకు వీధి వర్తక వ్యాపారస్తులు ఏం చేయాలో దిక్కు తోచని స్థితిలో ఉన్నారని అందుకే ఎర్రజెండా ఆధ్వర్యంలో ఏఐటియుసి తిరుపతి నగరంలో వీధి వర్తక వ్యాపారస్తులకు అండగా తిరుపతి కార్పొరేషన్ కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నదని వారు అన్నారు జనసేన పార్టీకి చెందిన వారు ఎమ్మెల్యే కదా అధికారం వారిది ఆదాయం మనది అన్న రీతిలో తెలుగుదేశం పార్టీ నాయకులు వ్యవహరిస్తున్నారని తిరుపతిని భాగాలుగా చేసుకుని ఒక్క నాయకుడికి ఒక్కో భాగం అన్న రీతిలో వీరి వ్యవహారం ఉంటుందని వీరి ఆటలు చూస్తూ ఎర్రజెండా ఊరుకోదని అవసరమైతే దశల వారి పోరాటానికి ఏఐటీయూసీ సన్నద్ధమవుతుందని అన్ని సంఘాలను రాజకీయ పార్టీలను కలుపుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి దాకా ఈ విషయాన్ని తీసుకెళ్లడానికి. ముఖ్యమంత్రిని కలిసి వినతి పత్రం సమర్పించడానికి ప్రణాళిక రూపొందిస్తామని వారు అన్నారుఇంతలో ఇంతలో కమిషనర్ గారు హామీ ఇవ్వడంతో ధర్నా కార్యక్రమాన్ని నిర్మించడం జరిగింది కమిషనర్ రాక. ం వ్యాపారస్తులకు అండగా ప్రకటన ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ధర్నా జరుగుతున్న సందర్భంలో మున్సిపల్ కమిషనర్ ఆఫీస్ కి రావడం జరిగింది. నేరుగా ధర్నా జరుగుతున్న ప్రాంతానికి వచ్చి నాయకుల దగ్గర ఆమె వినతి పత్రం తీసుకొని చర్చించడం జరిగింది తిరుపతి నగరంలో జరుగుతున్న దందాలు తెలుగుదేశం పార్టీ నాయకుల ఆగడాలు అందుకు మున్సిపల్ అధికారులు సహకరిస్తున్న తీరును మున్సిపల్ కమిషనర్ గారికి నాయకులు వివరించడం జరిగింది అందుకు స్పందించిన మున్సిపల్ కమిషనర్ గారు తిరుపతి నగరంలో వీధివర్తక వ్యాపారస్తులను ఏ ఒక్కరిని తొలగించమని అవసరమైన సహాయ సహకారాలు అందిస్తాం తప్ప ఏ ఒక్కరికి అన్యాయం జరగదని హామీ ఇచ్చారు ఆ తరువాత తన ఛాంబర్ కు నాయకులను రమ్మని చర్చించడం జరిగింది తిరుపతి నగరంలో ఫుట్ పాత్ లపై కొన్ని అంగళ్లు ఉన్నాయని కొన్ని పర్మినెంట్గా బంకులు ఏర్పాటు చేసుకొని పెట్టి ఉన్నారని కొంతమంది ఫుట్ పాత్ ను కార్ పార్కింగ్గకు ఉపయోగిస్తున్నారని అలాంటి వాటిని కచ్చితంగా తొలగిస్తామని అందుకు మీరు సహకారం అందివ్వాలి అని కోరారు అందుకు నాయకులు అంగీకరించడం జరిగింది అలాగే వీధి వర్తక వ్యాపారస్తుల కు గుర్తింపు కార్డు లు ఇవ్వాల్సని ట్రాఫిక్ కు అంతరాయం గా ఉంటే అలాంటి వాటిని తొలగించాల్సి వస్తే వారిని కచ్చితంగా వీధి వర్తక వ్యాపార చట్టానికి లోబడి తొలగింపులు ఉండాలని. రాత్రి ఫుట్ కోర్టు ఏర్పాటు చేయాలని అందుకు తిరుపతి ప్రాంతంలో ఐదు చోట్ల స్థలాలు చూపెట్టాలని వారు కోరారుఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు ఎన్ చంద్రశేఖర్ రెడ్డి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యు లు చిన్న పెంచలయ్య శివ కె వై రాజా గోవిందస్వామి .నాయకులు శ్రీనివాసులు పద్మనాభరెడ్డి మంజుల మహేంద్ర నరసింహులు వెంకటేష్ సురేష్ మునీంద్ర ఆర్ వి రమేష్ సురేష్ ఎల్ కె నాయుడు ప్రమీల సరిత అల్లాబకాష్ నాగభూషణం రైల్వే బాల శెట్టిపల్లి రవి రాము మరియు వీధి వర్తక వ్యాపారస్తులు పాల్గొన్నారు.

ప్రైవేట్ బస్సు కారు ఢీకొనడంతో ఇద్దరికీ తీవ్ర గాయాలు



విశాలాంధ్ర-గుడిపాల : మండలంలోని చిత్తూరు వేలూరు జాతీయ రహదారి ఎం సి ఆర్ క్రాస్ సమీపంలో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ ప్రైవేట్ బస్సు ను కారు ఢీకొనడంతో ఇద్దరికీ తీవ్ర గాయాలు అయ్యాయి గుడిపాల పోలీసులు తెలిపిన వివరాల మేరకు ఎం సి ఆర్ క్రాస్ సమీపంలో చెన్నై నుండి చిత్తూరు మీదుగా కర్ణాటక వెళ్లవలసిన ఈకో స్పోర్ట్ కారు అదుపుతప్పి చిత్తూరు నుండి వేలూరు వెళుతున్న ప్రైవేట్ బస్సును ఢీకొనడంతో కారులో ప్రయాణిస్తున్న అలియా సాధన(40) అతిఫ్ ఇక్బాల్(48) లు తీవ్ర గాయపడ్డారు ఘటనా స్థలానికి చేరుకున్న గుడిపాల పోలీసులు రోడ్డు ప్రమాదంలో గాయాలైన ఇద్దరిని మెరుగైన చికిత్స కోసం చిలపల్లి సిఎంసికి తరలించినట్లు తెలిపారు ప్రమాదంలో కారు నుజ్జు అయింది ఈ మేరకు గుడిపాల పోలీసులు కేసు నమోదు చేసి ప్రమాదానికి గల కారణాలను దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తాం

విశాలాంధ్ర - కుప్పం : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు కుప్పం ఆర్టీసీ బస్టాండ్ ను దేశంలోని అత్యున్నతమైన ప్రమాణాలు కలిగిన బస్టాండ్ గా నిర్మాణాలు చేపట్టడం జరుగుతుందని రాష్ట్ర రవాణా మరియు క్రీడల శాఖ మంత్రి రామ్ ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. మంత్రి ముందుగా బస్టాండ్,డిపో,గ్యారేజ్ ని పరిశీలించిన అనంతరం మీడియా తో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రి అయిన తర్వాత మొదటిసారిగా కుప్పం పర్యటన వచ్చిన సందర్భంగా నిన్న బస్టాండ్ వద్ద జరిగిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి మాటాడుతూ కుప్పం ఆర్టీసీ బస్టాండ్ ను దేశంలోని అత్యున్నతమైన ప్రమాణాలు కలిగిన బస్టాండ్గా నిర్మాణాలు చేపట్టాలని ఆదేశాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. ముఖ్యమంత్రి గారి ఆదేశాలతో నాలుగు ఐదు రకాల కు సంబంధించి డిపిఆర్ ను తయారు చేయాలని అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.ప్రజల సుఖ ప్రయాణమే ఆర్టీసీ ముఖ్య ఉద్దేశమని, కార్మికులు, ప్రజలు ఆర్టీసీ కి రెండు కళ్ళు లాంటి వారని,మంచి కండిషన్ కలిగిన బస్సులను రోడ్డుపై తీసుకురావడం జరుగుతుందన్నారు. కార్మికులు, ప్రజల భద్రతే ఆర్టీసీ యొక్క ముఖ్య మన్నారు. ఆర్టీసీ కార్మికులకు మంచి రోజులు వచ్చాయని నష్టాల్లో ఉన్న ఆర్టీసీని లాభాల్లోకి తీసుకురావడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వం లో ఆర్టీసీ సంస్థను నిర్వీర్యంచేయడంజరిగిందని, ఈరోజు ముఖ్యమంత్రి నియోజకవర్గంలో కుప్పం ఆర్టీసీ బస్టాండ్ నందు మంత్రిగా 5 కొత్త ఆర్టీసీ బస్సులను ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని, ముఖ్యమంత్రిగా కుప్పంకు రావడంతో నే 5 కొత్త బస్సు లను ప్రారంభించడంతో పాటుగా గతంలో 30 సర్వీసులను రద్దు చేసిన వాటిని మళ్ళీ పునరుద్ధరణ చేయడం జరిగిం దన్నారు.రాబోయే రోజుల్లో కుప్పం నుండి తమిళనాడు, కర్ణాటక, తెలంగాణ రాష్ట్ర లకు సర్వీసులు నడపడం జరుగుతుందన్నారు. మొన్న జరిగిన ఎన్నికలలో ఉద్యోగులు కార్మికులు తెలుగుదేశం పార్టీకి అత్యధికంగా ఓట్లు ద్వారా ఆదరించారన్నారు.ఎన్నికలకు ముందు మహిళలకు బస్సులో ఉచిత ప్రయాణం హామీ ఇవ్వడం జరిగిందని, రాష్ట్ర ప్రభుత్వం తరపున ఒక కమిటీని ఏర్పాటు చేసి కర్ణాటక, తెలంగాణ రాష్ట్రంలో ఉచిత బస్ ప్రయాణములలో చిన్న చిన్న సమస్యలు ఉంటే వాటిని పరిష్కరించు కొన్న తర్వాతనే మహిళలకు ఉచిత బస్ ప్రయాణం కలిగించడం జరుగుతుంద న్నారు. ఆర్టీసీ కార్మికుల ఉద్యోగుల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుం దన్నారు. ఏ సంస్థ లోనైనా కార్మికుల సుఖంగా ఉంటేనే ఆ సంస్థ అన్ని రకాలుగా అభివృద్ధి చెందుతుందన్నారు. అంతకు ముందు కుప్పం ఆర్టీసీ బస్టాండ్ నందు ప్రతి రోజు మధ్యాహ్నం 3 గంటలకు కుప్పం నుండి హైదరాబాద్ కు,మరియు గురువారం ఉదయం 5 గంటలకు కుప్పం నుండి నెల్లూరు కు వెళ్లే బస్సులను జండా ఊపి మంత్రి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డి వై సి యం ఈ. నాగేశ్వరరావు, డిపో మేనేజర్ పెంచలయ్య, ఆర్టీసీ అధికారులు సిబ్బంది కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

డ్రగ్స్ వినియోగానికి యువత బానిసలు కారాదు : కలెక్టర్

గంజాయి, మత్తు పదార్థాలు, డ్రగ్స్ అక్రమ రవాణా చేస్తే చట్ట రీత్యా చర్యలు తప్పవు: ఎస్పీ హర్ష వర్ధన్ రాజు

విశాలాంధ్ర - తిరుపతి : చట్ట విరుద్ధమైన మాదక ద్రవ్యాలు, డ్రగ్స్ , మత్తు పదార్థాలు ప్రజలు ఎవ్వరూ వినియోగించరాదని జిల్లా కలెక్టర్ ద్యానచంద్ర హెచ్ఎం, ఎస్పీ హర్ష వర్ధన్ రాజు సంయుక్తంగా పేర్కొన్నారు.బుధవారం ఉదయం స్థానిక ప్రకాశం రోడ్డు నుండి బాలాజీ కాలనీ వరకు డ్రగ్స్ దుర్వినియోగం మరియు మాదక ద్రవ్యాల అక్రమ రవాణ కు వ్యతిరేకంగా నిర్వహించిన అంతర్జాతీయ డ్రగ్స్ వ్యతిరేక దినోత్సవంలో భాగంగా ఏర్పాటు చేసిన ర్యాలీలో జిల్లా ఎస్ పి, తిరుపతి నగరపాలక కమీషనర్ అదితి సింగ్, సంబంధిత అధికారులతో కలసి కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు మత్తు పదార్థాల దుర్వినియోగం మరియు వాటి అక్రమ రవాణ అరికట్టడం పై అవగాహన కల్పించడం కోసం రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ రోజు ఈ ర్యాలీ ని నిర్వహించడం జరుగుతోందని అన్నారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం అనధికారిక డ్రగ్స్ , మత్తు పదార్థాల వినియోగం వల్ల ప్రజలకు ఏర్పడే దుష్ప్రభావాలపై , వాటి అక్రమ రవాణా పై ప్రజలకు అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం అని అన్నారు. రోగాలకు వాడే మందులను వైద్యుల సూచనల మేరకు ఆరోగ్య రీత్యా వాడాలని వాటికి బానిసలుగా మారితే వాటివల్ల దుష్ప్రభావాలు కలుగుతాయని అన్నారు. అలాగే మాదక ద్రవ్యాలు, డ్రగ్స్ బారిన పడి యువత వారి బంగారు జీవితాన్ని పాడు చేసుకోరాదని సూచించారు. స్కూల్స్ , కాలేజీలలో ఎవరైనా విద్యార్థులు మాదక ద్రవ్యాలకు బానిసలుగా మారి ఉన్నట్లు తెలిస్తే వారికి కౌన్సిలింగ్ ఇచ్చి మాదక ద్రవ్యాల వాడకం నుండి వారిని బయటకు తీసుకురావడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలు , స్వచ్ఛంద సంస్థలు మరియు ఇతర సంఘాలు సమభాగంగా మత్తుకు బానిసలైన వారి కేసులు తమ దృష్టికి వస్తే వారికి కౌన్సిలింగ్ ఇచ్చి వాటి వినియోగం నుండి బయటకు తీసుకుని రావడానికి కృషి చేయాలని అన్నారు. స్కూల్, కాలేజీల యాజమాన్యాలు, తల్లి దండ్రులు మత్తు పదార్థాలకు బానిసలైన వారిని గుర్తించి మత్తు నుంచి విముక్తి కలిగించుట కొరకు సందేహాలు, సూచనల కొరకు దగ్గరలోని రీహ్యాబిలిటేషన్ సెంటర్స్ ను సంప్రదిస్తే వీటిపై తగు సూచనలు, కౌన్సెలింగ్ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. డ్రగ్స్, మాదక ద్రవ్యాల అక్రమ రవాణా నేరమని శిక్షార్హులని అన్నారు. ప్రివెన్షన్ ఈజ్ బెటర్ దేన్ క్యూర్ అని,యువత మత్తుకు బానిస కాకుండా ముందుగానే అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అని తెలిపారు.జిల్లా ఎస్.పి మాట్లాడుతూ డ్రగ్స్ దుర్వినియోగం మరియు వాటి అక్రమ రవాణకు వ్యతిరేకంగా నిర్వహించే అంతర్జాతీయ డ్రగ్స్ వ్యతిరేక దినోత్సవంలో భాగంగా ప్రజలకు అవగాహన కల్పించడం పై ఈ రోజు ర్యాలీ నిర్వహించడం జరుగుతోందని అన్నారు. సమాజంలో డ్రగ్స్ సంబంధిత సమస్యలు ఎక్కువగా ఉన్నాయని, మందులు తమ ఆరోగ్య రీత్యా బాధ్యతాయుతంగా వాడాలని, ఎక్కడైనా అక్రమ డ్రగ్స్, మాదక ద్రవ్యాలు వినియోగం గుర్తిస్తే వాటిపై చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు, సంఘాల సమిష్టి కృషి ఉంటేనే వీటి వాడకాన్ని సమాజం నుండి పూర్తిగా తగ్గించగలమని అన్నారు. సమిష్టి బాధ్యతగా పోలీసు శాఖ కు అందరు ప్రజలు, సంస్థలు, సంఘాల సహకా రిస్తే డ్రగ్స్ దుర్వినియోగం దుష్ప్రభావాలపై , డ్రగ్స్ అక్రమ రవాణా, అనధికార డ్రగ్స్ వినియోగాన్ని పూర్తిగా నిర్మూలిం చగలమని అందరు సహకరించాలని ఈ సందర్భంగా కోరారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు.ఈ ర్యాలీలో పోలీస్ అధికారులు రాజేంద్ర, కులశేఖర్, జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ జానకి రాములు, సెట్విన్ సిఈఓ మురళి కృష్ణ, నగరపాలక సంస్థ ఉద్యోగులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆదర్శ గ్రామంగా దుర్గసముద్రంను అభివృద్ధి చేస్తాం



విశాలాంధ్ర -తిరుపతి రూరల్ :చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని సహకారంతో ఆదర్శ గ్రామంగా దుర్గసముద్రం ను అభివృద్ధి చేస్తామని తెలుగుదేశం పార్టీ చిత్తూరు జిల్లా ప్రధానకార్యదర్శి యు.మునిశేఖర్ అన్నారు.బుధవారం దుర్గసముద్రం గ్రామసచివాల యంలోముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, చంద్రగిరి శాసనసభ్యులు పులివర్తి నాని ఫోటోలను టీడీపీ నాయకులు ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదలందరికీ సంక్షేమ పథకాలను సమానంగా అందజేస్తున్న ఘనత తెలుగుదేశం పార్టీకే సాధ్యమవుతుందని అన్నారు.ప్రజలంతా అపారమైన నమ్మకంతో తెలుగుదేశం పార్టీకి పట్టం కట్టారని,వారందరికీ సముచిత స్థానం కల్పించి అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందేలా ఎమ్మెల్యే పులివర్తి నాని చూస్తారన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లురామచంద్రయ్య,రమేష్ బాబు,బాబు రాయల్,నాగరాజు సుధాకర్, రవి,వెంకటమునిరెడ్డి చంద్రశేఖర్, శంకర్,చెంగల్ రాయల్ప్రహ్లాద రెడ్డి,ఢిల్లీ,చికెన్ కుమార్,రమణారెడ్డి,చెంగయ్య యాదవ్, సచివాలయం సిబ్బంది,గ్రామస్థులు పాల్గొన్నారు.

నేడు జ్ఞాన దీపాలు పుస్తకావిష్కరణ



విశాలాంధ్ర - పలమనేరు : తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి ఆధ్వర్యంలో ముద్రించిన జ్ఞాన దీపాలు పుస్తకాన్ని గురువారం చిత్తూరులో ఆవిష్కరించనున్నట్లు సంస్థ అధ్యక్షులు వి .తులసినాథం నాయుడు తెలిపారు. పాఠశాలలో ప్రార్థన సమయంలో ఉపయోగపడే నీతి పద్యాలు, సూక్తులు, సామెతలతో ఈ పుస్తకాన్ని ముద్రించామన్నారు చిత్తూరులో శాసనసభ్యులు గురజాల జగన్మోహన్ చేతుల మీదుగా పుస్తకాన్ని ఆవిష్కరిస్తామన్నారు.

మాదక ద్రవ్యాలతో భవిత బుగ్గిపాలు

– సీఐ రారాజు

విశాలాంధ్ర-తొట్టంబేడు: మాదక ద్రవ్యాల వినియోగంతో యువత భవిత బుగ్గిపాలు అవుతుందని శ్రీకాళహస్తి రెండవ పట్టణ సీఐ రారాజు అన్నారు. తొట్టంబేడు ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో బుధవారం స్టెప్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో 'ప్రపంచ మాదకద్రవ్యాల దుర్వినియోగం... మాదకద్రవ్యాల అక్రమ రవాణా వ్యతిరేక దినం' నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శ్రీకాళహస్తి రెండవ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ రారాజు అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నేటి యువత మాదక ద్రవ్యాలకు బానిసైపోతూ, మృగంగా మారుతూ తమ జీవితాలను విచ్ఛిన్నం చేసుకుంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణా జరిపితే చట్ట ప్రకారం పదేళ్ల జైలు శిక్ష, జరిమానా విధిస్తారన్నారు. ఇక కళాశాల ప్రిన్సిపాల్ సుధాకర్ మాట్లాడుతూ... ఉజ్వల భవిష్యత్తు కలిగిన పిల్లలు ఈ మాదక ద్రవ్యాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. దురలవాట్లకు దూరంగా ఉండాలని కోరారు. సంస్థ మేనేజర్ రమేష్ మాట్లాడుతూ... మాదకద్రవ్యాలు వినియోగించడం వలన మనిషి విచక్షణా జ్ఞానం కోల్పోయి, మృగంలా వ్యవహరిస్తాడన్నారు. తద్వారా తమ ఆరోగ్య పరిస్థితులు తామే క్షీణింప చేసుకుంటూ, సామాజికంగా, ఆర్థికంగా నష్టపోతారన్నారు. మంచి పుస్తకం, మంచి స్నేహితుల ద్వారా లాభం పొందవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ సిబ్బంది భాస్కర్, గాయత్రి,రోజా,సురేష్,కళావతి,దేవేంద్ర, సునీత, కళాశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు.

విద్యామంత్రి లోకేష్ బాబును కలిసి పుష్ప గుచ్ఛం అందించిన మురళి

విశాలాంధ్ర – కార్వేటినగరం: ఐటీ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు పదవి బాధ్యతలు చేపట్టిన విజయవాడలో కార్వేటి నగరం మండలం తెలుగు యువత అధ్యక్షుడు తోటి మురళీమోహన్ పుష్ప గుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యారంగం మరింత అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు.

అతిసార పట్ల అప్రమత్తంగా ఉందాం

విశాలాంధ్ర-తొట్టంబేడు: వర్షాకాలం ఆరంభమైనందున అతిసారపట్ల అప్రమత్తంగా ఉండాలని కాసరం ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యులు డాక్టర్ సి.శివకుమార్, డాక్టర్ ఇ.మధవుదు సూచించారు. తొట్టంబేడు మండలం గుండేలిగుంట, కాసరం పాఠశాలల్లో విద్యార్థులకు బుధవారం అతిసార, నీటి కాలుష్యంపై అవగాహన కల్పించారు. నీటి కాలుష్యం వలన జరిగే అనర్థాలను గురించి వారు వివరించారు. అతిసార సోకితే ఓఆర్ఎస్, జింక్ మాత్రలు వాడాలన్నారు. ఏఎన్ఎంలు కూడా ఈ మందులు అందుబాటులో ఉంచుకోవాలని వారు ఆదేశించారు. ఇక గ్రామీణ ప్రాంతాల్లో నీటి పరీక్షలు కూడా నిర్వహించాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఆరోగ్య సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

చెరువు మట్టి అక్రమ తవ్వకాలు... అడ్డుకున్న గ్రామస్తులు

విశాలాంధ్ర- సత్యవేడు: సత్యవేడు మండలం మల్ల వారిపాలెం పదమర పంచాయతీకి సంబంధించి కొత్తచెరువు నుంచి అక్రమంగా తరలిపోతున్న మట్టి టిప్పలను పలువురు గ్రామస్తులు బుధవారం అడ్డుకున్నారు. గత వారం రోజులుగా కొందరు మట్టి దొంగలు కొత్త చెరువు నుంచి మట్టిని తవ్వేస్తూ తరలిస్తున్న నేపథ్యంలో గ్రామస్తులు కొందరు కథనరంగం తొక్కారు. ఈ క్రమంలో బుధవారం మహిళలతో సహా కొందరు గ్రామస్తులు కొత్త చెరువు వద్దకు చేరుకొని అక్రమంగా తవ్వుతున్న ప్రొక్లైన్ వాహనాలను,మట్టి లోడుతో తరలిస్తున్న టిప్పలను అడ్డుకున్నారు. ఇకనుంచి పిడికెడు మట్టి చెరువు నుంచి తరలించడానికి వీల్లేదని ఈ సందర్భంగా గ్రామస్తుల స్పష్టం చేశారు. అక్రమంగా మట్టిని తరలిస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. మట్టి తవ్వకాలను అడ్డుకోవడంతో సమాచారం అందుకున్న శ్రీసిటీ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని అక్రమ మట్టి తవ్వకాలపై ఆరా తీసి మట్టి తరలింపును ఆపేశారు. గత ప్రభుత్వ హయాంలో జిల్లా మైన్స్ అధికారుల నుంచి అనుమతి తీసుకొని కొత్తచెరువు నుంచి ప్రొక్లైన్ వాహనాల ద్వారా భారీ స్థాయిలో మట్టి తవ్వకాలు జరిపి తరలించడం జరిగింది. అయితే ఇటీవల సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కోడ్ అమలులోకి రావడంతో చెరువులో మట్టి తవ్వకాలను నిలిపివేశారు. కొత్త ప్రభుత్వం కొలువు తీరడంతో దీన్ని ఆసరా చేసుకుని కొత్తచెరువులో మళ్లీ యథావిధిగా మట్టి దొంగలు పడ్డారు. ప్రొక్లైన్ వాహనాలు ద్వారా చెరువు మట్టి తవ్వి టిప్పర్ల ద్వారా తరలించడం షరా మామూలుగా మారిపోయింది. చెరువు నుంచి అక్రమంగా మట్టి తరలిస్తున్న సంబంధిత ఇరిగేషన్ అధికారులు మొద్దు నిద్రపోవడంపై సర్వత్ర విమర్శలు వెలువెత్తుతున్నాయి. మట్టి దొంగలు కొందరు చెరువు మట్టిని అక్రమంగా తరలిస్తూ లక్షలకు లక్షలు పడగలెత్తుతున్న ఇరిగే షన్ అధికారులు చోద్యం చూడడం విమర్శలకు దారి తీస్తోంది. చెరువులో యదేచ్ఛగా మట్టి తవ్వకాలు చోటు చేసుకోవడం వల్ల చెరువు యొక్క రూపురేఖలే మారిపోతున్నాయి. చెరువులో మట్టి అక్రమ తరలిం పుపై సంబంధిత ఇరిగేషన్ ఏఈ బాబును వివరణ కోరగా కొత్త చెరువులో మట్టి తవ్వకాలకు ఎలాంటి అనుమతులు ఇవ్వలేదన్నారు. దీనిపై క్షేత్రస్థాయిలో పరిశీలించి చర్యలు తీసుకుంటామ న్నారు. ఇప్పటికైనా దీనిపై ఉన్నతాధికారులు స్పందించి మల్లవారిపాల్యం పదమర పంచాయతీ కొత్త చెరువు నుంచి అక్రమంగా మట్టి తరలిపోకుండా కట్టడి చేయడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు పలువురు కోరుతున్నారు.

రాహుల్ గాంధీ ఎంపికపై హర్షం

విశాలాంధ్ర– శ్రీకాళహస్తి: లోక్ సభలో 'ఇండియా' కూటమి తరపున కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని విపక్ష నేతగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం ఆనందంగా ఉందని ఆ పార్టీ నేత డాక్టర్ సముద్రాల బత్తెయ్యనాయుడు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. రాహుల్ గాంధీ విపక్ష నేతగా భారత ప్రజల తరపున పోరాడుతారని బత్తెయ్యనాయుడు తెలిపారు. ఆయనకు ప్రజలందరూ అండగా ఉండాలని ఆయన విజ్ఞప్తి చేశారు. రాబోయే కాలంలో రాహుల్ గాంధీ ప్రధాని కావడం ఖాయమని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

రుచికరమైన భోజనం అందించాలి

– విద్యాశాఖ అధికారి సుబ్రహ్మణ్యం

విశాలాంధ్ర – బుచ్చినాయుడు కండ్రిగ : మధ్యాహ్న భోజన పథకంలో విద్యార్థులకు పోషక విలువలతో కూడిన ఆహార పదార్థాలు అందించాలని మండల రెండవ విద్యాశాఖ అధికారి ఆవల సుబ్రహ్మణ్యం తెలిపారు. మండలంలోని ప్రాథమిక ప్రాథమిక ఉన్నత పాఠశాలలో బుధవారం ఆకస్మికంగా మధ్యాహ్నం భోజనాన్ని తనిఖీ చేశారు, విద్యార్థులతో పాటు భోజనం చేశారు, నెలవాయి, కల్లివెట్టు, మొక్కలచేను, వేణుగోపాలపురం, గాంధీ కాలనీ, ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలకు రుచికరమైన భోజనం అందించాలని, ప్రభుత్వం సూచించిన నాణ్యతాప్రమాణాలను పాటిస్తూ, పోషక విలువల కలిగిన ఆహార పదార్థాలు తయారు చేయడంలో చొరవ చూపాలని సూచించారు. వంటగది పరిసరాలు, భోజనం వంపిణీ చేసే ప్రదేశాలు, నిర్వాహకుల పరిశుభ్రత విషయంలో తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కలిగించారు. ప్రస్తుత ధరలకు అనుగుణంగా వంట చేయాలన్నారు, వంట గదిలో జాగ్రత్తలు పాటించాలన్నారు. మెనో ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలన్నారు. పాఠశాలలో విద్యార్థులు విద్యాసామర్థ్యాలపై విద్యార్థిని అడిగి తెలుసుకున్నారు విద్యార్థులు బోధించవలసిన పాఠలు పై ఆరా తీశారు.

యువత మత్తులో చిత్తు కావద్దు

విశాలాంధ్ర – కార్వేటినగరం : ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్, ఎన్సిసి విభాగము, కార్వేటి నగరము ఎన్ఫోర్స్మెంట్ విభాగము సహకారంతో బుధవారము అంతర్జాతీయ మత్తు మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భముగా ర్యాలీ నిర్వహించారు. ఈ ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ విజయులు రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ,యువత మత్తులో చిత్తు కావద్దని, ఉన్నత లక్ష్యాలను పెట్టుకుని... ఆ దిశగా అడుగులు వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఫోర్స్మెంట్ సబ్ ఇన్స్పెక్టర్ జి భారతి మాట్లాడుతూ యువత మత్తుని వదిలి ఆరోగ్యకరమైన జీవితాన్ని ఆస్వాదించాలని తెలియజేశారు. ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ధనంజయ రెడ్డి విద్యార్థుల తో మత్తు మాదకద్రవ్యాల వ్యతిరేక ప్రతిజ్ఞను చేయించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మాదకద్రవ్యాల వినియోగం ద్వారా దుష్పరిమానాలను గురించి తెలియజేసే బుక్లెట్లను పంచారు.. ఈ కార్యక్రమంలో కార్వేటి నగరము ఎన్ఫోర్స్మెంట్ సిబ్బంది వి రాజేష్, టి కార్తికేయన్, పీఎం దొరవేలి, సి గంగా అధ్యాపకులు డాక్టర్ హరిబాబు, డాక్టర్ సుబ్బారావు, డాక్టర్ బాబు, ఎస్ కార్తీక్, ప్రభుత్వ ఐటిఐ అధ్యాపకులు, విద్యార్థులు, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

వెంకన్నకు మొక్కులు తీర్చుకున్న టీడీపీ నేతలు

విశాలాంధ్ర-తొట్టంబేడు: బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి శాసనసభ్యులుగా విజయం సాధించి ప్రమాణస్వీకారం చేయడంతో తొట్టంబేడు మండలం చేమూరుకు చెందిన మాజీ ఆయకట్టు చైర్మన్ గ్రుంట కింద పల్లి గురువారెడ్డి కుమారుడు సుబ్రహ్మణ్యం రెడ్డి తిరుమలకు కాలినడకన వెళ్లి తలనీలాలు సమర్పించి బుధవారం మొక్కులు తీర్చుకున్నాడు. ఈయనతో పాటు మాజీ జన్మభూమి కమిటీ సభ్యుడు రేలంగి చంద్రయ్య, టీడీపీ కార్యకర్త గాలి మణి కూడా తిరుమలకు కాలినడకన వెళ్లి తలనీలాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.

పాఠశాలకు వేళయింది - పిల్లలు బడికి రావాలి

గిరిజన కాలనీల్లో తల్లిదండ్రులకు ఉపాధ్యాయులు అవగాహన

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ : గిరిజనుల విద్యార్థులు పాఠశాలకు వేళయింది విద్యా ర్థులు బడిలో ఉండాలని మండల రెండోవ విద్యాశాఖ అధికారి ఆవల ముని సుబ్రహ్మణ్యం తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు .రాష్ట్ర ప్రభుత్వం గిరిజన పిల్లలకు అందించే విద్య తో అభివృద్ధి చెందాలని ఉద్దేశంతో నేను బడికి పోతా కార్యక్రమంలో భాగంగా బుధవారం బడికి పోతా కార్యక్రమంలో మండల రెండోవ విద్యాశాఖ అధికారి గిరిజన కాలనీలలో తల్లిదం డ్రులకు అవగాహన కల్పించారు. విద్యా ప్రవేశంలో భాగంగా కల్లివెట్టు ఉన్నత పాఠశాల పరిధిలో గల గాంధీ కాలనీ, మొక్కలచేను గిరిజన కాలనీల్లో బడి బయట గల పిల్లలను గుర్తించి బడిలో చేర్పించే పనిలో నిమగ్నమైనారు మండల రెండోవ విద్యాశాఖ అధికారి ముని సుబ్రమణ్యం విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడుతూ, పాఠశాల ప్రారంభించారు, విద్యార్థు లకు ప్రభుత్వం అందించే విద్యాసామగ్రి అందుబాటులో ఉన్నాయి. విద్యార్థులు చదువుకో వాల్సిన వయసులో విద్యను అభ్యసిస్తే ఉన్నతమైన స్థానాలకు వెళ్తారని తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. దీంతో తల్లిదండ్రులు విద్యార్థులు పాఠశాలలకు పంపించడానికి సముఖత చూపారన్నారు.కల్లివెట్టు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రూపేష్ కుమార్,ఉపాధ్యాయ బృందం యువశ్రీ మురళి , సురేష్ బాబు, నాదెండ్ల మురళి, ముని మస్తాన్ రెడ్డి, జగన్నాథం, సి.ఆర్.పి.ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

హౌసింగ్ కార్యాలయం మూసివేతపై ఏఈ వివరణ

విశాలాంధ్ర- సత్యవేడు: బుచ్చినాయుడు కండ్రికలో 2024 జూన్ 22వ తేదీన జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో తాను పాల్గొన్నందున సత్యవేడులో హౌసింగ్ ఏఈ కార్యాలయానికి తాళం వేసినట్టు ఇంచార్జ్ హౌసింగ్ ఏఈ సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. మూతబడిన హౌసింగ్ కార్యాలయం అనే శీర్షికన ఈనెల 24వ తేదీ విశాలాంధ్ర దినపత్రికలో వార్త కథనం ప్రచురితమయ్యాయి.దీనిపై ఇంచార్జి ఏఈ సుబ్రమణ్యం ఉన్నతాధికారులకు వివరణ ఇచ్చారు. ఈనెల 22వ తేదీన తాను బిఎన్ కండిగ సమావేశంలో పాల్గొనట, వర్క్ ఇన్స్పెక్టర్,డేటా ఎంట్రీ ఆపరేటర్ ఫోర్ బి ఫోరమ్స్ పనులు నిమిత్తం సచివాలయానికి వెళ్లడం వల్ల ఏఈ కార్యాలయానికి తాళం వేశామన్నారు. మర్నాడు యధావిధిగా ఉదయం నుంచి సాయంత్రం వరకు విధుల్లో ఉన్నామన్నారు.

చిరంజీవి సేవ సంఘం ఆర్థిక సహాయం

విశాలాంధ్ర - సూళ్లూరుపేట : చిరంజీవి సేవా సంఘం వారి ఆర్థిక సహాయం10300 రూపాయలు సూళ్లూరుపట పట్టణంలోని బాపూజీ కాలనీలోని గిరిజన కాలనీకి చెందిన తుపాకుల చంద్ర కుటుంబానికి అందజేయడం జరిగింది. చిరంజీవి సేవా సంఘం అధ్యక్షుడు మా భాష మాట్లాడుతూ మా అన్నయ్య మెగాస్టార్ చిరంజీవి సేవ స్ఫూర్తితో తుపాకులు చంద్ర దివ్యాంగుడైన ఆత్మవిశ్వాసంతో ఆటో నడుపుకుంటూ కుటుంబాన్ని ఇద్దరు పిల్లలను పోషించుకుంటూ జీవనం సాగిస్తున్నాడు కొన్ని రోజుల క్రితం అతని ఆటోని కొంత మంది వ్యక్తులు ఆటో ధ్వంసం చేశారు ఇప్పుడు జీవనాధారం కష్టంగా ఉందని తెలుసుకున్న చిరంజీవి సేవా సంఘం సభ్యులు ఆటో రిపేరు ఖర్చులు కొరకు 10300 అందజేశారని తెలిపారు కార్యక్రమంలో చిరంజీవి సేవా సంఘం సభ్యులు మాభాష, హరిబాబు,కోటి, దాస్, ప్రేమ్, టిడిపి నాయకులు విజయలక్ష్మి, శ్యాంసుందర్, పాల్గొనడం జరిగింది.

పరమాల అరుంధతివాడలో వైభవంగా గంగమ్మ జాతర

ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఏకవీర సేవా ఫౌండేషన్ వ్యవస్థాపకులు పూజ్యశ్రీ ప్రతాప్ స్వామీజీ

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : మండలం, మిట్టకండ్రిగ పంచాయతీ, పరమాల అరుంధతివాడ లో గంగమ్మ జాతరను గ్రామ ప్రజలు బుధవారం వేడుకగా నిర్వహించారు. జాతర సందర్భంగా శ్రీ ప్రతాప్ స్వామీజీ ఊరేగింపుగా గంగమ్మ ఆలయానికి చేరుకున్నారు. గ్రామ ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. మహిళలు హారతులతో, యువత టపాకాయలు కలుస్తూ స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారిని దర్శించుకున్నారు. జాతర సందర్భంగా తరలివచ్చిన ప్రజలకు ఆశీర్వాదంచేస్తూ ఆప్యాయంగా పలకరించారు. ఈ కార్యక్రమంలో చుట్టూ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

దుప్పల వారి కండ్రిగలో డెంగ్యూ జ్వరాలు

పసికందుకు డెంగ్యూ నిర్ధారణ - పల్లెల్లో పేర్కొని పోయిన పారిశుధ్యం - గ్రామంలో అధికారుల బృందం సందర్శన

విశాలాంధ్ర - దొరవారి సత్రం : దొరవారి సత్రం మండల పరిధి లోని దుప్పల వారి కండ్రిగ గ్రామంలో ఓ చిన్నారి బాలుడుకు డెంగ్యూ జ్వరం నిర్ధారణ కావడంతో అధికారులు అప్రమత్తం అయ్యారు. దుప్పటి వారి కండ్రిగ గ్రామంలో అంకయ్య,భవానీల కుమారుడు 15 నెలలు బాలుడు గత కొన్ని రోజుల నుండి జ్వరంతో బాధపడుతుండేవాడు. అయితే రెండు రోజుల క్రితం తిరుపతిలోని రోయ్ ఆస్పత్రిలో పరీక్షలు చేయగా మంగళవారం డెంగ్యూ జ్వరంగా నిర్ధారించారు. విషయం తెలుసుకున్న గ్రామం అంతా ఒకసారి గా ఉలిక్కిపడింది. అప్పటికే గ్రామాల్లో కొంతమంది విష జ్వరాలతో బాధపడుతున్న విషయం తెలిసిందే. దొరవారి సత్రం మండల పరిధిలోని గ్రామాల్లో పారిశుధ్యం పేర్కొన పోతుంది. గతంలో ప్రతి గ్రామంలో ప్రత్యేక డ్రైవ్ లో ఏర్పాటు చేసి టైఫాయిడ్, మలేరియా, డెంగ్యూ, తదితర విష జ్వరాలు, అంటువ్యాధులు సోకకుండా ముందుగానే ప్రత్యేక ఏర్పాట్లు చేసేవారు. ప్రస్తుతం వైద్య సిబ్బంది గ్రామాల్లో కనుమరుకవడంతో ప్రజలు విష జ్వరాల బారిన పడుతున్నారు. డెంగ్యూ జ్వరం నిర్ధారణ కావడంతో వైద్య సిబ్బంది బుధవారం దుప్పల వారి కండ్రికలో ఏ డేస్ లార్వా, యాంటీ లార్వా, ఇంటింటా తిరిగి పరిశీలించారు. సబ్ యూనిట్ మలేరియా ఆఫీసర్ రమేష్ బాబు ఆధ్వర్యంలో గ్రామంలో ఎవరెవరికి జ్వరాలు ఉన్నాయి వారి వివరాలను సేకరించారు. వెంటనే నీటి గుంటలు, మురికి కాలువలు, పాత టైర్లు, ప్లాస్టిక్ బాటల్, పలు పరికరాలను పరిశీలించి అక్కడక్కడ ఉన్న లార్వా ను ధ్వంసం చేయాలని ఆయన సూచించారు. వీరితోపాటు గ్రామ సర్పంచ్ మధుసూదన్ రెడ్డి, హెల్త్ అసిస్టెంట్లు ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

శ్రీసిటీని సందర్శించిన ట్రైనీ ఐఏఎస్ అధికారులు

విశాలాంధ్ర-సత్యవేడు:ఏపీ దర్శన్‌స్టడీ టూర్‌లో భాగంగా2023 బ్యాచ్‌కు చెందిన ఆరుగురు ట్రైనీ ఐఏఎస్ అధికారులు (అసిస్టెంట్ కలెక్టర్లుగా శిక్షణలోవున్న) బుధవారం శ్రీసిటీని సందర్శించారు. శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి వీరికి సాదర స్వాగతం పలికారు.వారితో చర్చలసందర్భంగా,పారిశ్రామిక వృద్ధి, సుస్థిర పర్యావరణ వ్యవస్థ,సామాజిక బాధ్యతను సమన్వయం చేయడం ద్వారా ప్రపంచ స్థాయి వ్యాపార గమ్యస్థానంగాశ్రీసిటీ మారిందని ఆయన వ్యాఖ్యానించారు.స్థానిక ప్రజల ప్రమేయంతో ఈ ప్రాంత వ్యవసాయ ఆధారిత ఆర్థిక వ్యవస్థను పారిశ్రామిక శక్తి కేంద్రంగా శ్రీసిటీ ఎలా విజయవంతంగా మార్చిందో వివరించారు. మెగా పారిశ్రామికవాడ అభివృద్ధి పయనం,ఎదుర్కొన్న సవాళ్లతో పాటు శ్రీసిటీ ప్రపంచ స్థాయి మౌళిక సదుపాయాలు, ప్రగతి, ప్రత్యేకతలపై ప్రదర్శన ఇచ్చారు.ట్రైనీ ఐఏఎస్ అధికారుల పర్యటన పట్ల సంతోషం వ్యక్తం చేసిన డాక్టర్ సన్నారెడ్డి,వీరే కాకుండా దేశ విదేశాలకు చెందిన అధికారులు,వ్యూహకర్తలు, నిర్వాహకులు, సాంకే తిక నిపుణులు తమ అధ్యయనానికి శ్రీసిటీని ఎంచుకోవడం తమకు గర్వకారణమన్నారు. తమఅనుభవాలను వారితో పంచుకోవడం ఆనందంగా ఉందన్నారు.శ్రీసిటీ చక్కనిప్రణాళిక, అమలు, సుస్థిర పట్టణీకరణ సూత్రాలనుప్రశంసించిన ట్రైనీ ఐఏఎస్ ల బృందం,ఇతరులు అనుసరించాల్సిన ఒక మోడల్ గా దీనిని అభివర్ణించారు.శ్రీసిటీ అద్భుతమైనమౌళిక సదుపాయాలు, వ్యాపార అనుకూల వాతావరణం అందరినీ ఆకట్టుకుంటాయన్నవారు,తమ పర్యటనకు సహకరించిన శ్రీసిటీ ఎండీకి కృతజ్ఞతలు తెలిపారు. పర్యటనలో భాగంగా ట్రైనీ ఐఏఎస్ లు శ్రీసిటీ పరిసరాలు చుట్టి చూడ దంతో పాటు ప్రముఖఏసీలతయారీపరిశ్రమడైకిన్ ఇండియానుసందర్శించారు.శ్రీసిటీ అధికారులతో చర్చలసందర్భంగా ఎంతో ఆసక్తిగా శ్రీసిటీకిసంబంధించిన వివిధ అంశాలపై ఆరా తీసి తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు.

విక్రమ్ విద్యాసంస్థల విద్యార్థుల విజయభేరి

విశాలాంధ్ర - నాయుడుపేట : ఇంటర్మీడియట్ బోర్డ్ బుధవారం విడుదల చేసిన జూనియర్ ఇంటర్మీడియట్ ఇంప్రూవ్మెంట్ ఫలితాలలో విక్రమ్ విద్యాసంస్థల విద్యార్థులు విజయభేరి మోగించారు. గ్రూపులు ఏదైనా టౌన్ ఫస్ట్ తమ సంస్థకు చెందిన విద్యార్థులేనని లోకానికి చాటారు.ఎంపీసీ గ్రూపులో ఎం.హేమంత్ కుమార్ 466 మార్కులతో టౌన్ ఫస్ట్ సాధించడమే కాకుండా నాయుడుపేట టౌన్ లో ఇంతవరకు ఎవరు సాధించలేనని మార్పులు సాధించి సరికొత్త రికార్డు నెలకొల్పాడు.పి.ప్రశాంత్ 461,టి.అంకిత 461,షేక్ అఫీజా 460 మార్కులు సాధించి లెక్కలలో తమ విద్యార్థులు తగ్గేది లేదని నిరూపించారు.ఎంఈసి గ్రూపులో షేక్ సమీర్ 466 మార్కులతో నాయుడుపేటలో టౌన్ ఫస్ట్ గా నిలిచాడు.బైపిసి గ్రూపులో ఎం.దిలీప్ రెడ్డి 424 మార్కులు,ఎం.కరిష్మా 416మార్కులు సాధించారు.సీఈసీ గ్రూపులో ఎల్ సుష్మ 426 మార్కులు సాధించి కళాశాలకు అత్యుత్తమ ఫలితాలను అందించారు.కళాశాల డైరెక్టర్లు జలదంకి విజయబాబురెడ్డి,కామిరెడ్డి సుబ్బారెడ్డి, ముత్యాల.సంఘమిత్ర ఇతర అధ్యాపక బృందం అత్యున్నత ఫలితాలు సాధించిన విద్యార్థినీ విద్యార్థులను ప్రత్యేకంగా సత్కరించారు. తమ కళాశాలపై అభిమానంతో వారి బిడ్డలను తమ కళాశాలలో చేర్పించిన తల్లిదండ్రులకు రుణపడి ఉంటామని తెలిపారు. ఇంటర్మీడియట్ తరువాత పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యేలా సీనియర్ ఇంటర్మీడియట్ సిలబస్ తో పాటు,పోటీ పరీక్షలకు అణువుగా విద్యార్థులకు,తర్ఫీదు ఇస్తున్నట్లు కళాశాల డైరెక్టర్ జలదంకి విజయబాబురెడ్డి తెలిపారు. నాయుడుపేట పరిసర గ్రామీ ణప్రాంతాల విద్యార్థినీ విద్యార్థులకు,వాళ్లకి అర్థమయ్యేలా సులభతరమైన విద్యాభ్యాసం తమ అధ్యాపకులచే ఇప్పిస్తున్నామని ఆయన తెలిపారు.ప్రతి గ్రూపులోనూ విశేష అనుభవజ్ఞులైన అధ్యాపకుల పర్యవేక్షణలో, విద్యాభ్యాసం అందిస్తున్నట్లు ఆయన తెలిపారు ఇంతటి ఘనవిజయం సాధించడానికి కారుకులైన కళాశాల అధ్యాపకు బృందాన్ని విజయబాబురెడ్డి ప్రత్యేకంగా సత్కరించారు.

ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లమెంటరీ ఫలితాలలో రాయలసీమ కాలేజ్ విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : బుధవారం విడుదల అయిన ఇంటర్ మొదటి సంవత్సరం అడ్వాన్స్ సప్లమెం టరీ ఫలితాలలో రాయలసీమ కాలేజ్ విద్యార్థులు ప్రతిభ చాటారు. ఇంటర్ మొదటి సంవత్సరం అడ్వాన్స్ సప్లమెంటరీ ఫలితాలలో ఎంపిసి గ్రూపు నందు 470 మార్కులకు గాను 460 పైన మార్కులు సాధించారని కళాశాల డైరెక్టర్ ఖాయం సుబ్బరామిరెడ్డి తెలిపారు. ఎంపిసి గ్రూపు నందు 470 మార్కులకు పి.గంగ -463, షేక్ అమీరన్ -462, పి.జాహ్నవి -462, ఖాజీ మహమ్మద్ షాహిద్ 461, బి.శ్రీను-461, అలాగే బైపిసి గ్రూపు నందు 440 మార్కులు గాను 400 పైన మార్కులు సాధించిన విద్యార్థులు ముగ్గురు యు.గీతిక -430, కె.దీపక్ -415, జి.పద్మశ్రీ -415 మార్కులతో సత్తా చాటార న్నారు. అలాగే సీఈసీ గ్రూపు నందు 500 మార్కులకు గాను 470 మార్కులకు పైగా జి.నాగేశ్వరి -476 , ఐ.మునిరెడ్డెమ్మ -471, ఎం.దీక్షిత -470 మార్కులు సాధించినట్లు తెలిపారు. ఉత్తమ మార్కులు సాధించిన ప్రతి విద్యార్థిని విద్యార్థులకు, విద్యార్థుల తల్లిదండ్రు లకు కళాశాల డైరెక్టర్ ఖాయం సుబ్బరామిరెడ్డి, ప్రిన్సిపాల్ జై.భారతి రెడ్డి, అధ్యాపక బృందం అభినందనలు తెలియజేశారు.

ఇంటర్ ఫలితాలలో మధు శ్రీవాణి విద్యార్థుల ప్రభంజనం

విశాలాంధ్ర - పలమనేరు : 2024 మే నెలలో జరిగిన ఇంటర్ ప్రథమ సంవత్సరం ఇంప్రూవ్మెంట్ ఫలితాలలో మధు శ్రీవాణి విద్యార్థులు రాష్ట్రస్థాయిలో మార్కులు సాధించారని కళాశాల ప్రిన్సిపాల్ కే కృష్ణమూర్తి రెడ్డి తెలిపారు. ఎంపీసీ గ్రూప్ నందు 470 మార్కులు గాను చేతన 466 , కరిష్మా 466, జీవన 462 , బుస్రా ఫాతిమా 462, మోక్షజ్ఞ 460, తేజస్విని 460 మార్కులు సాధించినట్లు తెలిపారు అలాగే బైపిసి గ్రూపు నందు 440 మార్కులు గాను అల్బిన్ 436, జయశ్రీ 434, రోషిని 434, దివ్య 431 మార్కులు అలాగే సీఈసీ గ్రూపు నందు 500 మార్కులు గాను ఫిజా అంజుమ్ 486, నీహ 460, వేణుమాధవ్ 451 మార్కుల సాధించినట్లు తెలిపారు. అదేవిధంగా ఈ ఫలితాలలో 400 మార్కులు పైగా 105 మంది విద్యార్థులు సాధించినట్లు తెలిపారు విజయానికి కారకులైనటువంటి అధ్యాపకులను విద్యార్థులను తల్లిదండ్రులను కళాశాల ప్రిన్సిపాల్ సిపి శ్రీవాణి అభినందించారు.

పాత పింఛను విధానం అమలు చేయండి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ప్రభుత్వ ఉద్యోగులు పాత పింఛను విధానం అమలు చేయాలని ఏపీసీపీఎస్ ఈఏ నాయకులు విజ్ఞప్తి చేశారు. కుప్పం పర్యటనకు విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును బుధవారం ఈ సంఘం నేతలు కలసి వినతిపత్రం సమర్పించారు. అదేవిధంగా కుప్పంలో ఏర్పాటు చేసిన 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక'లో కూడా వారు వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా ఏపీసీపీఎస్ ఈఏ నేతలు మాట్లాడుతూ సీపీఎస్, జీపీఎస్ రద్దు చేసి ఓపీఎస్ విధానం అమలు చేయాలన్నారు. 2003 డీయస్సీ ఉపాధ్యాయులకు జీవో నంబరు:57 ప్రకారం పాత పింఛను అమలు చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలను విచ్ఛిన్నం చేస్తున్న జీవో నంబరు:117 వెంటనే రద్దు చేయాలని కోరారు. అదేవిధంగా ఉద్యోగ, ఉపాధ్యాయ పింఛనుదారులకు రావాల్సిన బకాయిలను వెంటనే విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ సీపీఎస్ ఈఏ తిరుపతి జిల్లా అధ్యక్షులు ఆర్.దేవానంద్, ప్రధాన కార్యదర్శి పి.వెంకట సుబ్బారెడ్డి, రాష్ట్ర కౌన్సిలర్, సంయుక్త కార్యదర్శి టి. శ్రీనాథ్, శ్రీకాళహస్తి అధ్యక్షులు వి. గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

బోడిలింగాల పాడులో ఘనంగా గంగమ్మ జాతర

విశాలాంధ్ర - తడ : మండల పరిధిలోని తడ కండ్రిగ పంచాయతీ పరిధిలోని బొడీలింగాల పాడు లో బుధవారం గంగమ్మ జాతర ఘనంగా ప్రారంభమైంది .ఈ సందర్భంగా గ్రామస్తులు భక్తి శ్రద్ధలతో మహిళలు పుజాసామగ్రి తో తలపై అంభళ్లను ఊరేగింపు గా బోడిలింగాల పాడు లో నున్న గంగమ్మ మిట్ట వద్ద నున్న అమ్మన్నికి నైవేద్యం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు .అనంతరం గ్రామస్తులు మహిళలు చెల్లాతమ్మ ఆలయానికి ఊరేగింపు గా మేల తాళాలతో డప్పులు వాయిస్తూ పుజాసామగ్రిని తల పై ఉంచుకుని చెల్లాతమ్మ ఆలయానికి చేరుకుని అమ్మన్ని కి పొంగళ్ళు పెట్టి తమ మొక్కులు తీర్చుకున్నారు.బుధవారం రాత్రి మేళ తాళాలతో బానా సంచాలు కాలుస్తూ గ్రామ వీధులగుండా ఊరేగింపు అనంతరం గంగమ్మ మిట్ట వద్ద అమ్మన్ని నిలుపు జరగనుంది.

వార్డు సచివాలయాన్ని తనిఖీ చేసిన కమిషనర్

విశాలాంధ్ర -చిత్తూరు : నగరంలోని దొడ్డిపల్లి మూడవ వార్డు సచివాలయాన్ని నగర కమిషనర్ అరుణ బుధవారం సాయంత్రం తనిఖీ చేశారు. సచివాలయ పరిధిలో సమస్యలపై స్థానిక నాయకులు, ప్రజలతో చర్చించారు. సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం వార్డు సచివాలయంలో రికార్డులను పరిశీలించారు. సచివాలయానికి వచ్చే ప్రజలతో మర్యాద పూర్వకంగా మెలగాలని సూచించారు. "స్టాప్ డయేరియా క్యాంపెయిన్" కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో పక్కగా అమలు చేయాలని కార్యదర్శులను ఆదేశించారు. గురువారం (రేపు)అన్ని పాఠశాలల్లో చేతుల శుభ్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని, పోస్టర్లు ప్రదర్శించడంతోపాటు మధ్యాహ్న భోజనానికి ముందు విద్యార్థుల చేతుల శుభ్రం చేయించాలన్నారు. కార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యులు నళిని, సీఎంఎం గోపి, వార్డు కార్యదర్శిలు పాల్గొన్నారు.

బడి ఈడు పిల్లలు బడిలో ఉండాలి

విశాలాంధ్ర - సోమల : సోమల మండలం లో ని అధ్యాపకులు గ్రామాల్లో పర్యటిస్తూ బడి ఈడు పిల్లల ను గుర్తింపు కార్యక్రమాలు చేపట్టారు. అందులో భాగంగా అన్నెమ్మ గారి పల్లి పంచాయతీ కి చేరిన పొలికి మాకుల పల్లి లో పర్యటించారు. ఆగ్రామం లో బడి కి రాకుండా ఉన్నటువంటి పిల్లలను గుర్తించి, వారి తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ ఇచ్చారు. అనంతరం వారి పిల్లలు బడిలో చేర్పించే విదంగా సందేహాలు సలహాలు ను సూచించారు. ఈ విదంగా నెల రోజులు పాటు సర్వే నిర్వహించి పిల్లలు ను బడి లో చేర్చే విదంగా అవగాహన కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమలో పి.ఆర్.సి. సోమ శేఖర్ ,ప్రధానోపాధ్యాయులు రమేష్ నాయుడు, నాగభూషణం రెడ్డి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

డయేరియాపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ : డయేరియా ప్రబలకుండా క్షేత్రస్థాయిలో వైద్య, ఆరోగ్యశాఖ అధికారులు సిద్ధంగా ఉండాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వారికి ఇన్ చార్జి ఎంపీడి ఓ త్రివిక్రరావు ఆదేశాలు చేశారు. మండల స్థాయి అధికారులు బుధవారం అప్రమత్తమై మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల, ఎస్సీ సాంఘిక సంక్షేమ వసతి గృహంలో, వేదాల శ్రీనివాసపురం గ్రామంలో డయేరియా వ్యాధిపై అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి దివాకర్ విద్యార్థులతో మాట్లాడుతూ గ్రామాలలో డ్రైనేజీ లో దోమలు బెడద లేకుండా తగిన చర్యలు చేపట్టే విధంగా తల్లిదండ్రుల ద్వారా జాగ్రత్త తీసుకోవాలన్నారు. డయేరియాతో పాటు సీజనల్ వ్యాధులు, కీటక జనిత వ్యాధులపై అవగాహన కలిగి అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. మొదట మండల విద్యాశాఖ అధికారి కే రవీంద్రనాథ్, పాఠశాల చుట్టూ శుభ్రంగా ఉంచుకోవాలని ఉపాధ్యాయులకు వంట నిర్వహకులకు సూచించారు వర్షాకాలం సమీపించబోతున్నది. క్లోరినేషన్ సరిగా జరగుతోందా లేదా అనే విషయం వైద్య ఆరోగ్య శాఖ అధికారులు సంబంధిత శాఖ అధికారులతో పరిశీలన చేసుకోవాలన్నారు. పరిసరాల శుభ్రతే కాకుండా వ్యక్తిగత శుభ్రత విషయంలో కూడా ప్రజల్లో అవగాహన కలిగి ఉండాలన్నారు. డిప్యూటీ తహసిల్దార్, చంద్రబాబు నాయుడు వసతి గృహంలో సిబ్బందితో మాట్లాడుతూ వర్షాలు కారణంగా కలిగే వ్యాధులపై హాస్టల్ సిబ్బంది అవగాహన కలిగి ఉండాలన్నారు, మరుగుదొడ్ల పరిశుభ్రత, త్రాగునీరు ట్యాంకు, క్లోరినేషన్ ద్వారా శుభ్రపరిచి విద్యార్థులకు శుద్ధి నీటిని అందజేయాలన్నారు. డయేరియా వ్యాధి ప్రబలక ముందే జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వైద్య సిబ్బందితో అందుబాటులో ఉండాలన్నారు.డయేరియా ప్రబలిన తర్వాత చేపట్టే చర్యల కంటే ముందస్తు చర్యల వల్ల ప్రాణాల్ని కాపాడినవారమవుతామని అన్నారు. ఏ విధంగా నైనా నీరు కలుషితమవుతోందన్న అంశంపై సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుని పనిచేయాలని ఆదేశించారు. వసతి గృహంలో 'సంపు'ను పరిశీలిస్తున్న అధికారులు ఈ కార్యక్రమంలో సిడిపిఓ రెడ్డి దేవకుమారి, పంచాయతీ కార్యదర్శి ఇందిరమ్మ, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిహెచ్ఓ వెంకటేశ్వర్లు, ఆర్ ఆర్ డబ్ల్యు ఎస్ ఏ ఈ, పోలీసులు బీసీ హాస్టల్ వార్డెన్ సింగమాల రామయ్య, ఎస్సీ హాస్టల్ వార్డెన్, సాల్మన్ రాజ్, మహిళా పోలీస్ కాంచన, ఇంజనీరింగ్ అసిస్టెంట్, తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాలలో సత్తాచాటిన టిఎంఆర్ విద్యార్థులు

విశాలాంధ్ర - నాయుడుపేట : నాయుడుపేట పరిసర ప్రాంతాలలో టీఎంఆర్ విద్యా సంస్థల కరస్పాండెంట్ తంబిరెడ్డి మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో నడపబడుతున్న విద్యాసంస్థలకు ప్రత్యేక స్థానం ఉంది. తన విద్యాసంస్థలలో విద్యార్థులకు విలువలతో కూడిన విద్యతోపాటు,సామాజిక స్పృహ, చక్కటి నడవడిక, పోటీ పరీక్షలకు తట్టుకునేలా ప్రత్యేకంగా తర్ఫీదు అందిస్తారు. 2024 జూనియర్ ఇంటర్ ఇంప్రూవ్ మెంట్ ఫలితాలలో నాయుడుపేట పట్టణంలోని టిఎంఆర్ జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించి కళాశాల సత్తా చాటారు.జూనియర్ ఎంపీసీలో ఏ.తన్మయి 470కి 463 మార్కులతో టౌన్ సెకండ్,పి శ్రీజ 470 కి 462 మార్కులతో టౌన్ థర్డ్ సాధించారు. జూనియర్ బైపీసీలో ఎస్.కె నఫియా అంజుమ్ 440కి 432 మార్కులతో టౌన్ ఫస్ట్ సాధించారు.జూనియర్ సీఈసీలో కే రాజశ్రీ 500 కి 443 మార్కులతో టౌన్ ఫస్ట్ సాధించారు.ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరము కూడా టౌన్ ఫస్ట్ టౌన్ సెకండ్ ర్యాంకులతో టీఎంఆర్ విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించారని కళాశాల కరస్పాండెంట్ తంబిరెడ్డి మనోహర్ రెడ్డి తెలియజేశారు.అలాగే జూనియర్ ఎంపీసీలో 450 పైగా మార్కులు 10 మంది విద్యార్థులు సాధించారు. అనంతరం అత్యుత్తమ ప్రతిభను కనపరిచిన విద్యార్థులను అధ్యాపకులు, కరస్పాండెంట్ మనోహర్ రెడ్డి లు పాల్గొన్నారు.

సాయి శ్రీ చైతన్య విద్యార్థుల మార్కుల ప్రభంజనం

విశాలాంధ్ర - గంగవరం : విద్యాశాఖ మంత్రి లోకేష్ విడుదల చేసిన ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ ఫలితాలలో సాయి శ్రీ చైతన్య జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు.ఎంపీసీ గ్రూపు లో 470 మార్కులకు గాను ఎన్ యమునా 466 ,ఎస్ హర్షిత 463, జి దీపిక 461, కే వెన్నెల 461,పి. కావ్య 461ఎన్ జస్వంత్ 460బైపిసి గ్రూపులో 440 మార్కులకు గాను మోహన్ కుమార్ 435,శ్రీదేవి 430,సుమయ ఫాతిమా 428, మహాలక్ష్మీ 428,శారదా 427 మార్కులుసీఈసీ గ్రూపు నందు సుమయా488 సుస్మిత 480హుమేరా 480 హేమలత 475 దీప్తి 475 మార్కులుఎం ఇ సి గ్రూపు నందు 500 మార్కులకు గాను గుణశేఖర్ 463 హిమేష్ 459 మిస్బా 443 సాధించి చిత్తూరు జిల్లాలో ఉత్తమమైన స్థానాన్ని కైవసం చేసుకున్నారు. ఇంతటి అత్యున్నతమైన మార్కులతో సాయి శ్రీ చైతన్య జూనియర్ కళాశాల పట్టణంలోని అన్ని కళాశాలల కన్నా మొదటి స్థానంలో నిలిచింది ఇంతటి విజయం సాధించిన విద్యార్థులను, అధ్యాపకులను కరస్పాండెంట్ ఎం.వి.ఆర్.రెడ్డి డైరెక్టర్ కిషోర్ మరియు ప్రిన్సిపాల్ ప్రమోద్ కుమార్ ప్రత్యేకంగా అభినందించారు.

యువత మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలి

విశాలాంధ్ర-కోట: యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని విద్యానగర్ ఎన్.బి.కే.ఆర్ ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ డాక్టర్ వి విజయ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.అంతర్జాతీయ మత్తు పదార్థాల వ్యతిరేక దినోత్సవం బుధవారం కళాశాలలో జరిగింది.ఈ సందర్భంగా సెబ్ అధికారులు విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.సెబ్ సిఐ డి శ్రీనివాసరావు మాట్లాడుతూ యుక్త వయసులో ఉన్న ప్రతి ఒక్కరూ దేశానికి వెన్నెముక లాంటి వారని అటువంటి యువత మత్తుపదాలకు బానిసై తమ భవిష్యత్తును దేశభవిష్యత్తును ప్రశ్నార్థకం చేసుకోకూడదన్నారు.అనంతరం ప్రతిజ్ఞ చేసారు,. విద్యానగర్ సెంటర్ వరకు మాదకద్రవ్యలకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ విద్యార ్థులతో అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఈకార్యక్రమంలో వాకాడు సిఐ.హరికృష్ణ,సెబ్ ఎస్సై జయరాం, కోట ఎస్సై నాగబాబు,ఎన్‌సిసి అధికారి డాక్టర్ గోవిందు. మాధవయ్య, ఎన్‌సి.సి క్యాడెట్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అవగాహన శిబిరం

విశాలాంధ్ర-పుత్తూరు టౌన్: పుత్తూరు జడ్పీ హై స్కూల్ గేట్ పుత్తూరులో ప్రభుత్వ హెూమియో డిస్పెన్సరీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సునీత ఆధ్వర్యంలో మంగళవారం అతిసార, సీజనల్ వ్యాధులపై అవగాహన ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దాదాపు 210 మంది పిల్లలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అతిసార వ్యాధి రాకుండా తగిన అవగాహన కల్పించామని, వేడి నీళ్ల తాగమని, పరిసరాల పరిశుభ్రత, హ్యాండ్ వాష్, పరిశుభ్రంగా ఉండాలని, ఉతికిన బట్టలను ధరించాలని చెప్పారు. అతిసార అయినా తర్వాత ఒళ్ళు నీరసంగా ఉంటే ఓఆర్ఎస్ తీసుకోవాలన్నారు. మజ్జిగతో కలిపిన అన్నం తీసుకోవాలన్నారు. సీజనల్ వ్యాధి రాకుండా హెూమియో మెడిసిన్స్ విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం, ఆశ, స్టాఫ్ నర్సులు పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్ష ఫలితాలలో శ్రీ లక్ష్మీనరసింహ విద్యార్థులు విజయం

విశాలాంధ్ర - కార్వేటినగరం : ప్రభుత్వం ప్రకటించిన ఇంటర్ ఫలితాలలో శ్రీ లక్ష్మీనరసింహ విద్యార్థులు ప్రతిభ చాటుకున్నారని కరస్పాండెంట్ దిలీప్ కుమార్ తెలియజేశారు. ఎంపీసీలో ఢిల్లీ, ఐశ్వర్య,దిలీప్ కుమార్ 462 మార్కులతో మొదటి స్థానంలో నిలిచారు. అలాగే బైపీసీలో కావ్య 417 మార్కులతో మొదటి స్థానం వచ్చినట్లు పేర్కొన్నారు. డైరెక్టర్లు ధనంజయ రెడ్డి,పురుషోత్తం సంతోషం పరిచారు.

వ్యక్తి ఆత్మహత్య

విశాలాంధ్ర -చిత్తూరు : నగరంలో లాడ్జిలో గుర్తు తెలియని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నట్లు చిత్తూరు వన్ టౌన్ పోలీస్ తెలిపారు. నగరంలోని సుందరయ్య వీధిలో ఓ లాడ్జిలో సుమారు 40 సంవత్సరాలు వయసు కలిగిన వ్యక్తి ఫ్యాన్ కు గురివేసుకొని ఆత్మకు చేసుకున్నట్లు పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం లాడ్జి గదిలో వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న విషయాన్ని లాడ్జి సిబ్బంది గమనించి పోలీసులు సమాచారం ఇచ్చారు. ఈ మేరకు శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం చిత్తూరు ఆస్పత్రి కి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

సప్లమెంటరీ ఫలితాల్లో 100శాతం ఉత్తీర్ణత

విశాలాంధ్ర - చౌడేపల్లి : స్థానిక జిల్లా పరిషత్ స్కూల్ ప్లస్ ఉన్నత పాఠశాలలో బుధవారం విడుదలైన ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం సప్లమెంటరీ పరీక్షా ఫలితాలలో 100శాతం స్కూల్ ప్లస్ చౌడేపల్లి విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు వైస్ ప్రిన్సిపాల్ అమర్నాథ్ రెడ్డి ప్రసంగిస్తూ ఇంటర్మీడియట్లో 100శాతం ఉత్తీర్ణత సాధించడం శుభపరిణామన్నారు .విద్యార్థులను ఆయన వారిని అభినందించారు పాఠశాలలో కేవలం బాలికలు మాత్రమే కాబట్టి విద్యార్థుల తల్లిదండ్రులు ఆలోచించి ప్రభుత్వ కళాశాలలో చేర్పించవలసినదిగా తెలియజేశారు. తాము ప్రత్యేకమైనటువంటి తరగతులు నిర్వహించడం వల్లనే ఈ ఫలితాలు సాధ్యమైనాయని ఆయన తెలిపారు. కావున బాలికలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ బాలికల కళాశాలలో చేర్పించాలని కోరారు. ప్రధానోపాధ్యాయులు నాగరాజు రెడ్డి విద్యార్థులను ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్లస్ ఉపాధ్యాయులు సోమశేఖర్ రమణప్ప విజయలక్ష్మి రాజన్న సుదర్శన్ పాల్గొన్నారు.

విద్యతోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు

విశాలాంధ్ర - నాయుడుపేట : నాయుడుపేట ఎంపీడీవో కార్యాలయ సమావేశ భవనమునందు బుధవారం నాయుడుపేట విద్యాశాఖ అధికారులు, పట్టణ,రూరల్ పరిధిలో ఉన్న అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులుతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈసందర్భంగా ఎంఈఓ శాంతి మాట్లాడుతూ, విద్యార్థులకు విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని అన్నారు.విద్య ప్రవేశం (పిల్లలందరూ బడిలో ఉండాలి)కార్యక్రమంలో భాగంగా మండలంలోని హైస్కూల్,అప్పర్ ప్రైమరీ స్కూల్,ప్రైమరీస్కూల్ ప్రధానోపాధ్యాయులు ఈసమావేశంలో పాల్గొన్నారు. ఎంఈఓ మునిరత్నం ప్రధానోపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ సమాజంలోని వ్యక్తులందరూ చదువుకున్నవారైతే మెరుగైన సమాజ నిర్మాణం జరుగుతుందని అభిప్రాయపడ్డారు. ఉపాధ్యాయులు పిల్లలుకు నాణ్యమైన విద్యను బోధించాలని సూచించారు.రాష్ట్రప్రభుత్వం బడిఈడు గల పిల్లలందరినీ బడిలో చేర్చేందుకు 'నేను బడికి పోతా" కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టిందన్నారు.ఉపాధ్యాయులు వారి ప్రాంతంలో ఉన్న తల్లిదండ్రులకు చదువు యొక్క విశిష్టతను వివరించి,వారి పిల్లలను పాఠశాలల్లో చేర్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం 'స్టాప్ డయేరియా' కార్యక్రమంపై ప్రధానోపాధ్యాయులకు అవగాహన కల్పించారు.ఈకార్యక్రమంలో థిస్ ఇస్ పర్సన్ గా సెకండరీ గ్రేడ్ టీచర్ జి.శరత్చంద్ర వ్యవహరించారు.

జూన్ 30న వకుళమాత ఆలయ వార్షికోత్సవం

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ :తిరుపతి రూరల్ మండలం పాతకాల్వ పంచాయితీ పేరూరు బండపై ఉన్న శ్రీ వకుళమాత ఆలయంలో జూన్ 30వ తేదీ వార్షికోత్సవ ఉత్సవం వైభవంగా నిర్వహించనున్నట్లు టీటీడీ బుధవారం ఒక ప్రకటనలో తెలిపింది.ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపింది.ఇందులో భాగంగా ఉదయం 8 గంటలకు మహాశాంతి హెూమం, పూర్ణాహుతి నిర్వహిస్తారు. అనంతరం ఉదయం 11 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు అమ్మవారి ఉత్సవర్లకు అష్టోత్తర కలశాభిషేకం జరుగనుందని ఆ ప్రకటనలో తెలిపింది.

మత్తు పదార్థాలకు యువత బానిస కాకూడదు

విశాలాంధ్ర - పలమనేరు : మత్తు పదార్థాలకు యువత బానిస కాకూడదని పలమనేరు సీనియర్ న్యాయవాదులు ఎల్. భాస్కర్. సయ్యద్ ఇస్మాయిల్ . ఆరిఫ్ ఉల్లా ఖాన్.లు తెలిపారు.ఈ మేరకు పలమనేరు సీనియర్ సివిల్ కోర్టు జడ్జి. మండల న్యాయ సేవ అధికార సంస్థ చైర్మన్ పగడాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పట్టణంలోని తీర్థం కృష్ణయ్య శెట్టి జూనియర్ కళాశాలలో న్యాయ విజ్ఞాన సదస్సును బుధవారం న్యాయవాదులు నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయవాదులు మాట్లాడుతూ మాదక ద్రవ్యాల దుర్వినియోగం పై ఇంటర్నేషనల్ డ్రగ్స్ డే ను పురస్కరించుకొని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు అవగాహన కల్పించామన్నారు మత్తుపదార్థాల వాడకం వల్ల చిన్న మెదడు రక్తనాళాలు దెబ్బతినడంతో శరీర మొత్తం పాడైపోతుంది అన్నారు. మాదకద్రవ్యాలు వాడడం వల్ల 10 పాయింట్ 72% మంది మృతి చెందుతున్నారన్నారు. దీంతో వారి కుటుంబంలోని పెద్దలు ఎవరైనా మృతి చెందితే మిగిలిన కుటుంబ సభ్యులు ప్రక్కదావ పట్టి రోడ్డుపై పడుతున్నారన్నారు. ధూమపానం మద్యపానం లపై ఆరోగ్యానికి హానికరం అని వ్రాసిన వాటిని కూడా వాడి కొంతమంది వారి జీవితాలను ఆరోగ్యాన్ని నాశనం చేసుకుంటున్నారన్నారు. 1985 వ సంవత్సరంలో చట్ట ప్రకారం గంజాయిని పండించి వ్యాపారం చేసే వారిని అయితే రాష్ట్రపతిగా జ్ఞాని జైల్ సింగ్ వచ్చిన తర్వాత గంజాయి పై నియంత్ర చట్టాన్ని తీసుకురావడం జరిగిందన్నారు అయితే మన రాష్ట్రంలోని ఈస్ట్ వెస్ట్ నందు గల శ్రీకాకుళం విజయనగరం నుండి అక్కడ సాగుచేసిన గంజాయి ని ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేసి డబ్బు చేసుకుంటున్నారు అన్నారు. ప్రస్తుత నూతన ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్లో మత్తు పదార్థాలు పై ప్రత్యేక దృష్టి సారించి డ్రగ్స్ అరికడతామని హెూం మినిస్టర్ వంగలపూడి అనిత ఈ మధ్యనే మీడియా ద్వారా తెలిపారు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మీద ఆ బాధ్యత ఉందన్నారు విద్యార్థులు యువత ఇతర సావాస దోషాలతో డ్రగ్స్ కు బానిసలు అవుతున్నారని అలాంటివారికి దూరంగా ఉండి విద్యపై దృష్టి సారించి ఉన్నత శిఖరాలను అధిరోహించి కళాశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. విద్యార్థి దశ నుండే మంచి అలవాట్లు నేర్చుకొని ప్రపంచవ్యాప్తంగా పేరొందిన అబ్దుల్ కలాం సరోజినీ నాయుడు ల మన దేశానికి ఉపయోగపడేలా నేర్చుకోవాలన్నారు మత్తుకు దూరంగా ఉంటేనే ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదగడానికి అవకాశం ఉంటుందన్నారు సమాజంలో మెజారిటీ యువతని ఆర్థికంగా ఆరోగ్యకరంగా నష్ట పోకూడదన్నారు ఇప్పటికే మత్తు పదార్థాలు వినియోగం పెరిగిపోతుందని దీనికి కారణం యువత అట్రాక్ట్ అవుతుండడమే అన్నారు కళాశాలలో అవగాహన నిఘా లేకపోవడంతో గంజాయి కోకైన్ హెరాయిన్ లాంటి మత్తుపదార్థాలకు బానిసలు అవుతున్నారన్నారు అక్రమ రవాణా పై అధికారులకు పట్టణాలు గ్రామాలలో యువత కు విద్యార్థులు తెలిస్తే సమాచారం తెలపాలన్నారు. సముద్రం లోని అలలకు రూపు లేదని శిలలకు చూపు లేదని కలలకు రూపు లేదని ఇక్కడి ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థుల విజ్ఞతకు హద్దే లేదని న్యాయమూర్తులు విద్యార్థులను అభినందించారు.. కళాశాల ప్రిన్సిపల్ కన్నయ్య మాట్లాడుతూ మత్తు పదార్థాల దుర్వినియోగంపై విద్యార్థులకు అవగాహన కల్పించినందుకు న్యాయవాదులకు ధన్యవాదాలు ఆయన తెలిపారు న్యాయవాదులు పేర్కొన్న విషయాలను విద్యార్థులు గుర్తుపెట్టుకుని పాటించాలన్నారు ఆర్థికంగా సామాజికంగా ఎదగడానికి ఉన్నత స్థానానికి ఎదిగేందుకు విద్యార్థులందరూ కృషి చేయాలని ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో అధ్యాపకులు శ్రీనివాసులు విద్యార్థులు పాల్గొన్నారు.

ఓపిఎస్ అమలు చేయాలి

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : ఏపీ సీపీఎస్ఈ ఏ తిరుపతి జిల్లా శాఖ ఆధ్వర్యంలో తరఫున సిపిఎస్, జిపిఎస్ ను రద్దుపరిచి ఓపిఎస్ ను అమలు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి వినతిపత్రం అందజేశారు. బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని ఏపీ సిపిఎస్ ఈఏ తిరుపతి జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా ప్రెసిడెంట్ ఆర్ దేవానంద్, జనరల్ సెక్రెటరీ పీ.వెంకట సుబ్బారెడ్డి, రాష్ట్ర కౌన్సిలర్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి టి. శ్రీనాథ్, శ్రీకాళహస్తి ప్రెసిడెంట్ వి. గంగయ్య పుంగనూరు నుండి మనోహర్ కలిసి సీఎంకి వినతిపత్రం అందజేశారు. ఏపీ సీపీఎస్ఈ ఏ తరఫున సిపిఎస్, జిపిఎస్ను రద్దుపరిచి ఓపి ఎస్ ను అమలు చేయాలని కోరి, సంఘం తరఫున రిప్రజెంటేషన్ సమర్పించారు. దానికి సీఎం చంద్రబాబు నాయుడు సానుకూలంగా స్పందించి చేస్తాము అని హామీ ఇచ్చినట్లు సంఘ సభ్యులు తెలిపారు.

కోనేటి ఆదిమూలంను కలిసిన సర్పంచులు

విశాలాంధ్ర - బుచ్చి నాయుడు కండ్రిగ : సత్యవేడు నియోజకవర్గం కూటమి ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలంను బుధవారం బి ఎన్ కండ్రిగ మండలం పార్లపల్లి సర్పంచ్ చలపతి, కొత్తపాలెం సర్పంచ్ కేతారీ హరిప్రసాద్, సర్పంచ్ తదితర నాయకులు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిసి శ్యాలువతో ఆయన సన్మానించారు. ఎమ్మెల్యే గ్రామాల పరిస్థితులపై వారితో చర్చించారు. ఎన్డీయే కూటమి ప్రభుత్వం లో మనకు అంతా మంచే జరుగుతుందని తెలిపారు. సమిష్టిగా మీరందరూ నా గెలుపుకు కృషి చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. వీరితో పాటు సీనియర్ నాయకులు తోట దొర స్వామిరెడ్డి తదితరులు వున్నారు.

చెట్టు పై నుండి పడి యువకుడు మృతి

విశాలాంధ్ర - రామకుప్పం : ప్రమాదవశాత్తు చెట్టు పై నుండి కింద పడి యువకుడు మృతి చెందిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది పరిధిలోని బందార్ల పల్లి పంచాయతీ వినాయక పురం గ్రామంలో విషాద సంఘటన చోటు చేసుకుంది స్థానికులు మరియు మృతుని కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం వినాయక పురం గ్రామానికి చెందిన చంద్ర(30) అనే యువకుడు మంగళ వారం సాయంత్రం తాను పెంచుకుంటున్న గొర్రెలకు మేత కోసం ఇంటికి సమీపంలో ఉన్న వేప చెట్టులో ఆకు కోసేందుకు చెట్టు ఎక్కాడని ఈ క్రమంలో ప్రమాదవశాత్తూ జారి కింద పడ్డాడని వెంటనే స్పందించిన కుటుంబ సభ్యులు ఆటో ద్వారా కుప్పం పీఈఎస్ ఆసుపత్రి కి తరలిస్తుండగా మార్గమధ్యమైన శాంతిపురం సమీపంలో ప్రాణాలు కోల్పోయాడని ఇక చేసేది లేక మృత దేహాన్ని ఇంటివద్దకు తీసుకురావడం జరిగిందన్నారు అనంతరం జరిగిన సంఘటనపై రామకుప్పం పోలిసులకు మృతుని భార్య భువనేశ్వరి పిర్యాదు చేసిందని ఆమె ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కుప్పం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు మృతునికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారని ప్రభుత్వం ఆదుకోవాలని మృతుని కుటుంబ సభ్యులు కోరారు కాగా మృతదేహానికి తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు ఆనంద రెడ్డి తదితరులు తమ ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు అనంతరం పది వేల రూపాయల నగదును వారి కుటుంబ సభ్యులకు అందజేసి మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి మృతుని కుటుంబ సభ్యులకు ప్రభుత్వం ద్వారా అన్ని విధాలా ఆదుకుంటామని హామీ ఇచ్చారు నందారెడ్డి, ముని రెడ్డి, సుబ్రమణ్యం, మురళి, పెరుమాళ్, చంద్రశేఖర్ రెడ్డి, రంగనాధం, గోవర్ధన రెడ్డి, మని తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ వినియోగదారుల సమావేశం

విశాలాంధ్ర - పాకాల : పాకాల మండలం వల్లివేడు గ్రామపంచాయతీ వల్లివేడు నందు నేడు విద్యుత్ వినియోగదారుల సమావేశం నిర్వహించనున్నట్లు రూరల్ ఏ ఈ జనార్ధన్ రావు తెలిపారు.విద్యుత్ సమస్యల పరిష్కారం కొరకు వల్లివేడు సబ్ స్టేషన్ వద్ద వినియోగదారుల సమావేశం నిర్వహిస్తున్నామని విద్యుత్ సరఫరా, బిల్లుల చెల్లింపులలో సమస్యలు ఉన్నట్లయితే ఈ సమావేశంలో పాల్గొని తమ దృష్టికి తీసుకుని వచ్చి పరిష్కారం పొందవచ్చని అయన తెలిపారు.

శ్రీమంతం వేడుకలలో పులివర్తి సుధా రెడ్డి

విశాలాంధ్ర - పాకాల : చంద్రగిరి శాసనసభ్యులు పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధా రెడ్డి బుధవారం పాకాల మండలంలో శ్రీమంతం వేడుకలలో పాల్గొన్నారు. తన స్వగ్రామం పులివర్తి వారి పల్లెలో నిర్వహించిన కిరణ్ కుమార్ సతీమణి శ్రీదేవి శ్రీమంతం వేడుకలలో సుధా రెడ్డి పాల్గొని శ్రీదేవికి నుదుటున తిలకం దిద్ది అక్షింతలు వేసి పండంటి బిడ్డకు జన్మనివ్వాలని ఆశీర్వదించారు. ఇలాంటి కార్యక్రమాలు గ్రామీణ సాంప్రదాయాలకు చక్కటి వేదికలుగా ఆమె అభిప్రాయపడ్డారు. కార్యక్రమానికి వచ్చిన వారిని ఆప్యాయంగా పలకరించి అందరి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.

30న జీ తెలుగులో వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్ గా ఊరు పేరు భైరవకోన



విశాలాంధ్ర - తిరుపతి: జీ తెలుగు ఈ నెల 30వ తేదీన మరో సూపర్ హిట్ హారర్ థ్రిల్లర్ తో మీ ముందుకు ఆసక్తి కరమైన కథాంశంతో మిస్టరీ, అడ్వెంచరస్ హారర్ మూవీగా రూపొందిన ఊరు పేరు భైరవ కోన ప్రదర్శన కానుందనీ సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. ఊరు పేరు భైరవకోన' సినిమా కథ బసవ పాత్ర చుట్టూ తిరుగుతుంది బసవ (సందీప్ కిషన్) తన స్నేహితుడు జాన్ (వైవా హర్ష)తో కలిసి ఓ దొంగతనం చేస్తాడు. ఈ క్రమంలో పోలీసుల నుంచి తప్పించుకుంటూ అనుకోకుండా భైరవకోన అనే ఊరిలోకి వస్తారు. భైరవకోన ఊరు ప్రత్యేకత ఏంటి , అక్కడ కనిపించే మనుషులు ఎవరు, గరుడ పురాణంలో కనపడకుండా పోయిన నాలుగు పేజీలకి భైరవకోనకి మధ్య ఉన్న సంబంధం ఏంటి, అనే విషయాలు తెలియాలంటే ఊరు పేరు భైరవకోన సినిమా చూడాల్సిందే అన్నారు. ప్రధాన నటీనటుల అద్భుతమైన నటన ఆకట్టుకునే కథాంశంతో ఫాంటసీ, డ్రామాగా ప్రేక్షకులను అలరించేందుకు 'ఊరు పేరు భైరవకోన' సిద్ధమైందన్నారు. విఐ ఆనంద్ దర్శకత్వం వహించిన ఈ సినిమాలో సందీప్ కిషన్, వర్ష బొల్లమ్మ, కావ్య థాపర్ ప్రధాన పాత్రలు పోషించగా, వైవా హర్ష, వెన్నెల కిషోర్, పి. రవికుమర్ ఇతర కీలకపాత్రలు పోషించారు.

మొక్కలు నాటుదాం ..భూగర్భజలాలను పెంచుదాం

విశాలాంధ్ర - చౌడేపల్లి : మొక్కలు నాటి పర్యావరణాన్ని పరి రక్షిద్దామని వర్షపు నీటిని భూమిలోకి ఇంకింపజేసి భూగర్భ జలా లను పెంపొందిద్దామని వేము ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (చిత్తూ రు జిల్లా పి. కొత్తకోట) కళాశాల విద్యార్థులు హర్షవర్ధన్ హేమం తులు అన్నారు. కమ్యూనిటీ సర్వీస్ ప్రాజెక్టు కింద కళాశాల విద్యార్థులు ఇరికిపెంటలో వెంకటరామయ్య శెట్టి పొలంలో మొక్క లు నాటే కార్యక్రమం చేపట్టారు. వన సంరక్షణతో మానవాళి కి రక్షణ ఉంటుందన్నారు. మొక్కలు నాటాలని వాటిని సరికితే క్షామం తప్పదన్నారు. ముఖ్యంగా అడవులకు నిప్పు పెట్టరాదని దానివల్ల వాతావరణ సమతుల్యత దెబ్బతిని కరువు వచ్చే సమస్య ఉంద న్నారు. అనంతరం గాలి నీటి కాలుష్యం ఆరోగ్య సంరక్షణ ఆహా రపు అలవాట్లు వంటి వాటిపై గ్రామస్తులకు అవగాహన కల్పిం చారు. నీరు గాలిని కలుషితం చేయడం వల్ల వాతావరణం తో పాటు ప్రజా ఆరోగ్యం దెబ్బతింటుంది అన్నారు మనం తీసుకుం టున్న ఆహార పదార్థాలు వాటి వల్ల కలిగే ప్రయోజనాలను గ్రామ స్తులకు విద్యార్థులు వివరించారు ఈ కార్యక్రమంలో రైతులతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

జనం సొమ్ముతో వైసిపి ప్యాలెస్‌ల నిర్మాణమా?

ప్యాలెస్‌లను ప్రభుత్వ కార్యాలయాలకు వినియోగించాలి

టిడిపి నాయకులు లక్కమనేని మధుబాబు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: ప్రజల సొమ్ముతో విలాసవంతమైన ప్యాలెస్ ల మాదిరిగా రాష్ట్రవ్యాప్తంగా వైసిపి కార్యాలయాలు నిర్మిస్తారా అని టిడిపి నాయకులు లక్కమనేని మధుబాబు ప్రశ్నించారు. రాష్ట్రవ్యాప్తంగా ఇటీవల వెలుగులోకి వచ్చిన వైసీపీ కార్యాలయాలపై ఆయన మాట్లాడుతూ శ్రీకాళహస్తి నియోజకవర్గం రేణిగుంట విమానాశ్రయం సమీపంలో ప్రభుత్వానికి చెందిన రెండు ఎకరాల పైగా విస్తీర్ణంలో కోట్లాది రూపాయలు వెచ్చించి విలాసవంతమైన వైసీపీ కార్యాలయానికి స్థలం కేటాయించి ఏడాదికి ఎకరాకి కేవలం రూ. వెయ్యి చెల్లించేలా 33 ఏళ్ల పాటు భూమిని లీజుకు తీసుకోవడం ఏంటని మండిపడ్డారు. ప్రజల సొమ్మును దుర్వినియోగం చేసి ప్యాలస్ లు కట్టుకోవడం దుర్మార్గమని నిబంధనలను అతిక్రమించిన మాజీ సీఎం జగన్ పై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ఇందుకు సహకరించిన అధికారులపై కూడా శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా రుషికొండ మొదలుకొని ప్రభుత్వ స్థలాల్లో నిర్మిస్తున్న వైసిపి కార్యాలయాలను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని ప్రభుత్వ కార్యాలయ నిర్వహణ కోసం వినియోగించాలని ప్రభుత్వాన్ని కోరారు. శ్రీకాళహస్తి నియోజకవర్గం లో శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ముక్కంటి ఆలయ పాలనతో ప్రక్షాళన మొదలుపెట్టి పట్టణ శివారు ప్రాంతమైన రాజీవ్ నగర్ ఆక్రమ నిర్మాణాలకు అడ్డుకట్టు వేసి నియోజకవర్గం లోని రేణిగుంట, శ్రీకాళహస్తి పట్టణ పారిశుధ్యం పై దృష్టి సారించి నియోజకవర్గ ప్రజల మన్ననలను అతి తక్కువ కాలంలోనే పొందారని కొనియాడారు. తన తండ్రి నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత కీర్తిశేషులు మాజీ మంత్రివర్యులు బొజ్జల గోపాలకృష్ణారెడ్డి పాలన తరహాలోనే ప్రస్తుతం నియోజకవర్గ అభివృద్ధికి బాటలు వేస్తూ బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి పయనిస్తూ తండ్రికి తగ్గ తనయుడుగా నిరూపించుకున్నారని అన్నారు.

బంగారయ్య ఆదర్శప్రాయుడు : ప్రిన్సిపాల్ పి.స్వరూప

విశాలాంధ్ర - కార్వేటినగరం :స్థానిక ఆర్కే ఎస్సార్ ప్రభుత్వ జూనియర్ కళా శాలలో జూనియర్ సహాయకులుగా పనిచేస్తూ పదవి విరమణ చేస్తున్న తంబూర బంగారయ్య ఆదర్శప్రాయుడని ప్రిన్సిపాల్ పీ స్వరూప పేర్కొన్నారు బుధవారం జరిగిన పదవి విరమణ అభినందన సభ ఆమె అధ్యక్షతన జరిగినది. పూర్వ ప్రిన్సిపాల్ కే.బాలసుబ్రమణ్యం రాజు మాట్లాడుతూ బంగారయ్య విధులు పట్ల నిబద్ధతగా వ్యవహరించే వారిని అన్నారు పూర్వ ప్రధాన ఆచార్యులు యస్ .బాల సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఆయన క్రమశిక్షణ కలిగిన వ్యక్తిని అన్ని విధులను సమయపాలనతో పూర్తి చేయగల సమర్థుడని కొనియాడారు.డాక్టర్ కమలాకర రెడ్డి అభినందన గేయమాలికను సమర్పించారు. పలువురు ఉపన్యాసకులు వివిధ కళాశాల పాఠశాలల సిబ్బంది బంధుమిత్రులు దుశాలువలతో ఘనంగా సత్క రించారు. ఈ కార్యక్రమంలో హేమలత సుబ్బారావు డాక్టర్ కమలాకర రెడ్డి విజయ్ కుమార్ వేణుగోపాల్ సురేష్ బాబు ప్రదీప్ కుమార్ డాక్టర్ మాధవ నాయుడు రామకృష్ణ తదితరులు ప్రసంగించారు. బంగారయ్య అందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది విద్యార్థులు బంధుమిత్రులు పలువురు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఘనంగా బైరెడ్డిపల్లి హైస్కూల్ హెచ్ఎంకు వీడ్కోలు

విశాలాంధ్ర -బైరెడ్డిపల్లి : మండల కేంద్రమైన బైరెడ్డిపల్లి బాయ్స్ హైస్కూల్ హెచ్ఎం విశ్వనాథయ్యకు బైరెడ్డిపల్లి విద్యాశాఖ తరపున బుధవారం ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా బైరెడ్డిపల్లి ఎంఈఓలు వేణుగోపాల రెడ్డి, సుబ్రమణ్యం ఆధ్వర్యంలో మండలంలోని ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినిలు, ఎం ఆర్సి సిబ్బంది కలిసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎంఈఓలు మాట్లాడుతూ విశ్వనాథయ్య పాఠశాల అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారని కొనియాడారు. ఈ సందర్భంగా విశ్వనాథయ్య మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి మండలంలోని ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు తల్లిదండ్రులు అధికారులు తమకు ఎంతగానో సహకరించినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అధికారులు ఉపాధ్యాయులు, ఎమ్మార్సీ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ వైద్యశాలను ఆకస్మిక తనిఖీ చేసిన టాస్క్ ఫోర్స్

విశాలాంధ్ర - సోమల :సోమల మండలం లోని ప్రభుత్వ వైద్యశాల ను తనిఖీలు నిర్వహించి న జిల్లా ప్రాజెక్టు మేనేజ్మెంట్ అధికారి రామ్ మోహన్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇరికిపెంట, ఎర్ర నాగుల వారిపల్లి, పద్దీ పల్లి లోని పాఠశాల విద్యార్థులకు రక్త నమూనా ల ను సేకరించారు. వారి కి హిమోగ్లోబిన్ 10 శాతం ఉన్నట్టు తెలిపారు. ఈ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం వారు పాఠశాలలు కు సరఫరా చేసే ఆహార పదార్థాల వలన విద్యార్థులు కు సరిపోయిందని అన్నారు. అలాగే వైద్యశాల లో సచివాలయంలో పనిచేసే ఏ.ఎన్.ఎం లకు ప్రభుత్వం ద్వారా సరఫరా అగు ఆహార పదార్థాలను ఏవిధంగా మనం వినియోగించుకోవలో తెలియజేసారు.అలాగే ఏవిధంగా ప్రభుత్వం కు ఆరోగ్య సమాచారం అందజేయలో వివరించారు. అంతే కాకుండా సిబ్బంది సమయ పాలన పాటించాలని కొందరు సమయ పాలన పాటించలేదని తమ దృష్టి కి వచ్చిందని తెలిపారు. ఈ క్రమంలో వైద్య సిబ్బంది రోగులకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని వైద్యాధికారి కి సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి. డా.జయసింహ ,సిబ్బంది అమరనాథ్, మదనిక, కార్యదర్శి. మేనక ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బాలప్పగారిపల్లిలో

ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు

విశాలాంధ్ర - సోమల : సోమల మండలం లోని కందూరు గ్రామ పంచాయతీ పరిధి లోని బాలప్ప గారి పల్లి లో సీజనల్ వ్యాధులు నిర్మూలించాలనే అధికారులు ఆదేశాల తో పారిశుద్ధ్య పనులు ను కార్మికులు చే ముమ్మరం గా నిర్వహించారు. ఈ క్రమంలో కార్యదర్శి జయశంకర్, మణి లు మాట్లాడుతూ మండల అభివృద్ధి అధికారి నారాయణ సూచనల మేరకు అంటు వ్యాధులు ప్రబల కుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టామని తెలిపారు. ముఖ్యంగా మురుగు నీరు నిల్వ కుండా చర్యలు తీసుకొన్నామని తెలిపారు. గ్రామస్తులు కు తమ ఇంటి పరిసరాల్లో పరిశుభ్రంగా ఉంచుకోవాలని మహిళలు ను కోరారు

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి సాదర వీడ్కోలు

విశాలాంధ్ర - తిరుపతి : చిత్తూరు జిల్లా కుప్పం రెండు రోజుల పర్యటనకు విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారు పర్యటనను ముగించుకొని బుధవారం సాయంత్రం 4.30 గం.లకు పీఏఎస్ మెడికల్ కళాశాలలో ఏర్పాటుచేసిన హెలిప్యాడ్ నుండి బెంగళూరుకు బయలుదేరి వెళ్లారు..రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి రాష్ట్ర రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి, అనంతపురం రేంజ్ డీఐజీ షిమోషి, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్,జిల్లా ఎస్పీ మణి కంఠ చందోలు,ఎం ఎల్ సి కంచర్ల శ్రీ కాంత్, చంద్రగిరి,పూతలపట్టు, నగరి,మదనపల్లి ఎం ఎల్ ఎ లు పులివర్తి నాని,మురళీ మోహన్, భాను ప్రకాష్ , షాజహాన్ భాష.. జిల్లా జాయింట్ కలెక్టర్ పి. శ్రీనివాసులు,కుప్పం ఆర్డీఓ శ్రీనివాసులు, మాజీ ఎమ్మెల్సీలు దొరబాబు, గౌనివారి శ్రీనివాసులు, నాయకులు చల్లా బాబు, మునిరత్నం, డా.సురేష్, ప్రజా ప్రతినిధులు అధికారులు సాదర వీడ్కోలు పలికారు..

శ్రీ పద్మావతి అమ్మవారిని దర్శించుకున్న టీటీడీ ఈవో జె.శ్యామల రావు

విశాలాంధ్ర - తిరుపతి : టీటీడీ ఈవో జె.శ్యామలరావు బాధ్యతలు స్వీకరించిన అనంతరం తొలిసారిగా తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారిని దర్శించుకు న్నారు.ఆలయం వద్ద జేఈవో శ్రీ వీరబ్రహ్మం ఈవోకు స్వాగతం పలికారు. ధ్వజస్తంభానికి మొక్కుకున్న అనంతరం శ్రీ పద్మావతి అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం ఆశీర్వాద మండపంలో ఆయనకు అర్చకులు వేద ఆశీర్వాదం చేశారు. తరువాత జేఈవో శ్రీ వీరబ్రహ్మం అమ్మవారి ప్రసాదాలు అందజేశారు. ఆలయ డిప్యూటీ ఈవో గోవింద రాజన్, ఆగమ సలహాదారుశ్రీ శ్రీనివాసాచార్యులు, అర్చకులు బాబు స్వామి పాల్గొన్నారు.అంతకుముందు తిరుపతిలోని టీటీడీ పరిపాలన భవనంలో గల తమ కార్యాలయంలో ఈవో శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. తరువాత టీటీడీ అధికారులు, ఉద్యోగులు ఈవోను మర్యాదపూర్వకంగా కలిశారు.

టాస్క్ ఫోర్సు కార్యాలయాన్ని సందర్శించిన తిరుపతి జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు

విశాలాంధ్ర - తిరుపతి : తిరుపతి టాస్క్ ఫోర్సు కార్యాలయానికి తిరుపతి ఎస్పీ, టాస్క్ ఫోర్స్ ఇన్చార్జిగా ఇటీవల చార్జి తీసుకున్న వీ.హర్షవర్ధన్ రాజు విచ్చేసి బుధవారం సందర్శించారు. ఆయనకు టాస్క్ ఫోర్స్ ఎస్పీ పి.శ్రీనివాస్ పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. టాస్క్ ఫోర్స్ ఇన్చార్జి కార్యాలయంలో ఆయన అధికారులతో మాట్లాడారు. ఎర్రచందనం అక్రమ రవాణా జరుగుతున్న విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. అడవుల్లో చేపడుతున్న కూంబింగ్, సమాచార వ్యవస్థ గురించి ఎస్పీ శ్రీనివాస్ ఆయనకు వివరించారు. ఇంకా టాస్క్ ఫోర్సులో అటవీ అధికారుల పనితీరు గురించి తెలుసుకున్నారు. కూంబింగ్ ఆపరేషన్ల పనితీరు గురించి అధికారులు వివరించగా ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. దాదాపు గంట పాటు ఆయన టాస్క్ ఫోర్సు అధికారులతో సమావేశమయ్యారు. తరువాత ఆయన మాట్లాడుతూ టీమ్ లు ఆపరేషన్లపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొవాలని తెలిపారు. ఎర్రచందనం స్మగ్లింగ్ జరగకుండా ఉండేలా స్మగ్లర్లను నిరోధించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఫీల్డ్ ఆపరేషన్లలో అటవీ శాఖా సిబ్బందితో సమన్వయం చేసుకోవాలని సూచించారు. స్మగ్లర్లను పట్టుకునేందుకు వీలుగా ఆపరేషన్లు చేపట్టాలని చెప్పారు. ఈ సమావేశంలో తిరుపతి కార్యాలయంతో పాటు, కడప, రైల్వే కోడూరు సబ్ కంట్రోల్ సిబ్బంది కూడా పాల్గొన్నారు. ఇంకా టాస్క్ ఫోర్సు డీఎస్పీ చెంచుబాబు, ఏసీఎఫ్ శ్రీనివాస్, ఆర్ఐలు సురేష్ కుమార్ రెడ్డి, కృపానంద, చిరంజీవులు పాల్గొన్నారు.

జూన్ 27 నుండి 29వ తేదీ వరకు శ్రీ సుందరరాజస్వామి వార్షిక అవతార మహోత్సవాలు

విశాలాంధ్ర - తిరుపతి : తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయానికి అనుబంధంగా ఉన్న శ్రీసుందరరాజస్వామివారి అవతార మహోత్సవాలు జూన్ 27 నుండి 29వ తేదీ వరకు వైభవంగా జరుగనున్నాయి.ఈ మూడు రోజుల పాటు మధ్యాహ్నం 3 నుండి సాయంత్రం 4 గంటల వరకు శ్రీ కృష్ణస్వామి ముఖ మండపంలో శ్రీ సుందరరాజ స్వామివారికి వైభవంగా అభిషేకం నిర్వహిస్తారు. ఇందులో భాగంగా ఉత్సవర్లకు పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్ళు, పసుపు, చందనంతో విశేషంగా అభిషేకం చేస్తారు. అనంతరం సాయంత్రం 5.45 నుండి 6.15 గంటల వరకు శ్రీ సుందరరాజస్వామివారికి ఊంజల్ సేవ జరుగుతుంది. రాత్రి 7 నుండి 8.30 గంటల వరకు వాహన సేవ నిర్వహిస్తారు. శ్రీసుందరరాజస్వామివారు మొదటి రోజు పెద్దశేష వాహనం, రెండో రోజు హనుమంత వాహనం, చివరిరోజు గరుడ వాహనంపై ఆలయ నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులకు దర్శనమిస్తారు. ఈ ఉత్సవాల సందర్భంగా మూడు రోజుల పాటు శ్రీ పద్మావతి అమ్మవారి ఊంజల్ సేవను టీటీడీ రద్దు చేసింది.

డయేరియా నియంత్రణకు చర్యలు చేపట్టాలి

: కమిషనర్ అదితిసింగ్

విశాలాంధ్ర - తిరుపతి : తిరుపతి నగరపాలక సంస్థ పరిధిలో డయేరియా ప్రబలకుండా ముందస్తుగా అన్ని జాగ్రత్తలు చేపట్టాలని సూచిస్తూ తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అదితిసింగ్ బుధవారం రఘునాధరెడ్డి కాలనీ, ఎస్టీవి నగర్, రైతుబజార్ ప్రక్కనున్న వాటర్ ట్యాంక్, సీతమ్మ నగర్ ఏరియా, రిజర్వాయిర్ కాలనీ, చిన్నబజార్ వీధి, గాంధీ రోడ్డు ప్రాంతాల్లో ప్రాంతాల్లో నీటి కుళాయిలు, వాటర్ ట్యాంక్లను, సంపులను, వాటర్ సప్లై లైన్లను ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. డయేరియా ప్రభలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఇంజనీరింగ్ అధికారులకు కమిషనర్ తెలియజేస్తూ, ముఖ్యంగా వాటర్ సోర్స్ లో వెంటనే నీటి కాలుష్య పరీక్షలు నిర్వహించాలని, నిర్ధారణమైనచో నియంత్రణ చర్యలు చేపట్టాలన్నారు. అలాగే వివిధ డ్రైన్ల గుండా వెళ్లే తాగునీటి పైపులైన్లను క్షున్నంగా పరిశీలించాలని, లీకేజిలు వుంటె పూర్తిస్థాయిలో లీకేజీలను అరికట్టాలని, అదేవిధంగా వాటర్ ట్యాంకులను పూర్తిగా తనిఖీ చేసి శుభ్రంగా ఉండేటట్లు చూడాలని, క్లోరినేషన్ చేయడం తప్పనిసరిగా వుండేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. నగరపాలక సంస్థ ద్వారా సరఫరా చేసే నీటి విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, నీటి నాణ్యతపై ప్రతిరోజు తనిఖిలు నిర్వహించాలని, ముఖ్యంగా ఎక్కడైనా లీకేజీలు ఉంటే వెంటనే నియంత్రించేలా కృషి చేయాలని తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ అదితిసింగ్ ఐఏఎస్ తెలిపారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజనీర్ తిరుమాలిక మోహన్, మునిసిపల్ ఇంజనీర్లు చంద్రశేఖర్, వెంకట్రామిరెడ్డి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్ రెడ్డి, డిఈలు సంజీవ్ కుమార్, మహేష్, తేజశ్వి వున్నారు.

శాస్త్రోక్తంగా సామూహిక అక్షరాభ్యాసం

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయంలోని గురుదక్షిణామూర్తి సన్నిధిలో బుధవారం సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం శాస్త్రోక్తంగా నిర్వహించారు. దేవదాయ, ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో ముక్కంటి ఆలయ అధికారులు ఈ కార్యక్రమం నిర్వహించారు. సామూహిక అక్షరాభ్యాసం పురస్కరించుకుని గురుదక్షిణా మూర్తికి ప్రత్యేక పూజలు చేశారు. గురుదక్షిణామూర్తి సన్నిధిలో సామూహిక అక్షరాభ్యాస ప్రాముఖ్యతను గురించి వేదపండితులు వివరించారు. అనంతరం చిన్నారుల చేత 'ఓం నమః శివాయ' అంటూ పలకల్లో రాయించారు. చిన్నారులందరికీ మంచి జ్ఞానం ప్రసాదించాలని... వీరందరూ సరస్వతీపుత్రులు కావాలని వేదపండితులు ఆకాంక్షించారు. కాగా సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమానికి హాజరైన విద్యార్థులకు ఆలయం తరపున విద్యాసామాగ్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్వీ నాగేశ్వరరావు, ఆలయ అధికారులు ఎన్ ఆర్ కృష్ణారెడ్డి, మల్లిఖార్జున ప్రసాద్, ఏకాంబరం, ఎంఈవో అంబటి బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

ఓడిపోయినా సరే... నిధులు తీసుకొస్తా

కాళంగి గ్రాయిన్‌కు పట్టిన గ్రహణాన్ని వీడిస్తా :మాజీ ఎంపీ వరప్రసాద్

విశాలాంధ్ర - తడ : గత ఎన్నికల్లో తాను ఎంపీగా ఓడిపోయినా కూడా నాకున్న పరపతిని ఉపయోగించి కోస్టల్ కారిడార్ అభివృద్ధి కొరకు కేంద్రం నుండి నిధులు సమకూర్చి స్థానిక ఎమ్మెల్యేల సహకారంతో అభివృద్ధి చేసి చూపిస్తానని మాజీ ఎంపీ వరప్రసాద్ పేర్కొన్నారు. బుధవారం తడ మండలం పరిధిలోని వాటంబేడు సమీపం వద్దనున్న కాళంగి గ్రాయిన్ ను పరిశీలించే క్రమంలో తడ ఎస్ఆర్ఎం గ్రాండ్ హోటల్లో ఇరిగేషన్ డిపార్ట్మెంట్ అధికారుల తో చర్చిస్తూ స్థానిక విలేకరులతో మాట్లాడారు. తాను తిరుపతి ఎంపీగా నిలిబడి ఓడిపోయిన కూడా కేంద్రం ప్రభుత్వం లోన్నున్న బీ జే పీ నాయకత్వం తో నాకున్న సాన్నిహిత్యం ద్వారా కేంద్రం నుంచి నిధులు తీసుకురాకపోతే నేను వరప్రసాద్ ఐఏఎస్ నే కాదు అని అన్నారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దశాబ్దాల తరబడి కాళంగి నది గ్రాయిన్ కి పట్టిన గ్రహణాన్ని విడింపించే దిశగా ప్రణాళికలు సిద్ధం చేసి శాశ్వత నిర్మాణం చేసి చూపిస్తానని అన్నారు గూడూరు సూళ్లూరుపేట ఎమ్మెల్యేల సహకారంతో కోస్టల్ ప్రాంతాల అభివృద్ధి కొరకు తన వంతు సహాయ సహకారాలు అందించి కేంద్రం నుండి నిధులు తెప్పించి పులికాట్ ముఖద్వారం , దొరవారి సత్రంలోని మీజూరు చెక్ డ్యాం, తడమండల పరిధిలోని కాలంగి గ్రెయిన్ నిర్మాణం , నేలపట్టు పేర్నాడు ,వేనాడు రొడ్లతో పాటు వేనాడు ఇరక్కం బ్రిడ్జి నిర్మాణాన్ని ఏర్పాటు చేసేందుకు వైల్డ్ లైఫ్ యాక్టు ను ప్రధానమంత్రి తో చర్చించి ఆ యాక్ట్ ను తీసి వేసేందుకు చర్యలు తీసుకుంటానని అన్నారు వైల్డ్ లైఫ్ ఆక్ట్ లో ఒక వాక్యాన్ని తీయాలన్నా చేర్చాలన్న ఈ దేశం లో పీఎం నరేంద్ర మోడీ ఒక్కరికీ మాత్రమే సాధ్యమని అందుచేత ప్రధాన మంత్రి తో చర్చించి ఈ ప్రాంత ప్రజల కొరకు ఆ యాక్టులో మార్పు తెచ్చేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు . ఈ యాక్ట్ తొలగింపు వల్ల తీర ప్రాంతంలో నివసించే 50, 60 గ్రామాల ప్రజలకు రోడ్లు వంటి మౌలిక వసతులు , చెక్ డ్యాం లు , గ్రాయిన్ల పనులు పూర్తి చేస్తే త్రాగునీరు ,సాగునీరు ను అందించ వచ్చని తెలిపారు. ఈ సమస్యలన్నింటినీ గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్, సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి విజయశ్రీ గార్ల సహాయ సహకారాలతో తీర ప్రాంత ప్రజల చిరకాల సమస్యలను పరిష్కరించ వచ్చని ధీమా వ్యక్తం చేశారు. ప్రస్తుతం కాళంగి గ్రేయిన్ యొక్క స్థితిగతులు గురించి తెలుసుకునేందుకు ఇరిగేషన్ డిపార్ట్మెంట్ కు చెందిన ఇరిగేషన్ డీ ఈ శ్రీదర్, ఏ ఈ రమేష్ ద్వారా క్రితంలో కాళంగి గ్రాయిన్ ఏర్పాటు చేయాలనుకున్న ప్రదేశం గ్రాయిన్ ఏర్పాటుకు ఎంత ఎస్టిమేషన్ వేశారని టెండర్లు ఎన్ని కోట్లు వెచ్చించాలని ,ఎందుకు టెండర్లు వేసేందుకు కాంట్రాక్టర్లు ముందుకు రాలేదని అధికారులతో అడిగి తెలుసుకున్నారు . దాదాపు ఏడుసార్లు టెండర్లు క్యాన్సిల్ అయినట్టు కూడా అధికారులు వరప్రసాద్ దృష్టికి తెచ్చారు.కాళంగి నది ప్రవహించే మ్యాప్ ను అధికారుల వద్ద అడిగి తెలుసుకున్నారు . దీంతో వరప్రసాద్ గ్రాయిన్ నిర్మాణానికి ఇప్పుడున్న రేట్ల ఆధారంగా అత్యధిక ఎస్టిమేషన్ వేసి తనకు ఒక నివేదిక అందజేయాలని అధికారులను కోరారు అందుకు తగ్గట్లుగా టెండర్లు ఏర్పాటు చేసి గ్రాయిన్ పనులు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటానని తెలిపారు .ఈయన వెంట మత్స్యకార నాయకుడు బొమ్మన పళని ,తడ మండల బీ జే పీ అధ్యక్షులు కృష్ణ ,తెలుగుదేశం నాయకుడు సెల్వం తదితరులు పాల్గొన్నారు